Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం 24 డిసెంబర్ 2024 / సంపుటి: 23 సంచిక: 298 పేజీలు: 12 వెల: రూ.4.00

TELANGANA & ANDHRA PRADESH







## పివికి ప్రముఖుల నివాళి

- తెలుగు వాడైనందుకు గర్వకారణమని వెల్లడి



మిగతా 2లో..



### పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్23 : భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

- రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**సంధ్యా థియేటర్ ఘటన పోలీసుల వైఫల్యం**

**అల్లు అర్జున్‌పై ప్రభుత్వం కక్షసాధింపు**

**మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్23 : అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ మిగతా 2లో..



# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- డియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్23 : తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా మిగతా 2లో..

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం

\- కేటీఆర్

మిగతా 2లో..



హైదరాబాద్,డిసెంబర్ 22 : ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి

# టిక్కెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు

## సిఎం రేవంత్ నిర్ణయాన్ని స్వాగించిన ఎగ్జిబిటర్స్

- సింగిల్ స్క్రీన్ బతకాలంటే ఇది మంచి నిర్ణయం
- అత్యవసర సమావేశంలో పలు అంశాలపై చర్చ



హైదరాబాద్,డిసెంబర్23 : ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. పెంచిన టికెట్ రేట్ల భారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయని అభిప్రాయపడ్డారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అనే అంశాలను పంచుకున్నారు. 'కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్, యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలోనూ అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయలన్న నిర్మాతల నిర్ణయం సరైనది కాదని అన్నారు. 'బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ మిగతా 2లో..

## సందేశాత్మక చిత్రాలకు చోటేది

- జైభీమ్ లాంటి సినిమాలకు అవార్డులేవీ
- స్మగ్లర్ లాంటి పుష్ప సినిమాకలు అవార్డులా
- మంత్రి సీతక్క ఆవేదన

మిగతా 2లో..

## సహనాన్ని కోల్పోయా.. క్షమించండి

- జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన కమిషనర్



హైదరాబాద్, డిసెంబర్23 : హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మిగతా 2లో..

# రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్


- 44 గ్రామాల మంచినీటి పనులకు మరమ్మత్తులు
- కృష్ణా జిల్లాలో పలు పనులకు శంకుస్థాపన

విజయవాడ,డిసెంబర్23 : కంకిపాడు మండలంలోని గొడవర్రు గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం పర్యటించారు. రూ.3.5 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న గొడవర్రు -రొయ్యూరు రోడ్డు పనులను పవన్ పరిశీలించారు. ఇటీవల కంకిపాడులో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తి మేరకు అధ్వాన్నంగా ఉన్న రొయ్యూరు రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలంటూ పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు తుదిదశకు చేరుకోవడంతో పవన్ పరిశీలించారు. స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి మిగతా 2లో..



# బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లలో తక్షణ మరమ్మత్తులు
- 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి,డిసెంబర్23 : స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్. శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ మిగతా 2లో..

## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ బాసట

- 50 లక్షల చెక్కు అందచేత



హైదరాబాద్,డిసెంబర్23 :సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి 'పుష్ప' చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థికసాయం అందించింది. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మాత నవీన్ సోమవారం రూ.50లక్షల చెక్కును మృతురాలి కుటుంబానికి అందించారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి మిగతా 2లో..

(మొదటి పేజీ తరువాయి..)

# పివికి ప్రముఖుల నివాళి

హైదరాబాద్,డిసెంబర్23 : భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎస్ వేణుగోపాలాచారి, పివి కుటుంబ సభ్యులు వాణి తదితరులు పివి ఘాట్ వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పివి తెలుగు వాడైనందుకు గర్వకారణమని అన్నారు. ఆయన సంస్కరణలు దేశానికి మార్గం చూపాయని అన్నారు. దేశాన్ని క్లిష్ట సమయంలో ఆదుకున్నారని అన్నారు. పివి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీవీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ దేవానికి దిశాదశ చూపిన నేతని అన్నారు. ఆయన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివన్నారు.

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం

సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

# సందేశాత్మక చిత్రాలకు చోటేది

ములుగు,డిసెంబర్23 : అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

## సహనాన్ని కోల్పోయా..క్షమించండి

మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా' అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ బాసట

తెలుసుకున్నారు. అనంతరం రేవతి భర్తను పరామర్శించి చెక్కును అందించారు. 'తొక్కిసలాట ఘటనలో రేవతి చనిపోవడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి తీరనిలోటు. ప్రస్తుతం బాబు శ్రీతేజ్ కోలుకుంటున్నాడు. బాధిత కుటుంబానికి మా వంతు సాయం చేయడానికి ఇక్కడకు వచ్చాం. వారి కుటుంబానికి ఎప్పటికీ అండగా నిలబడతాం' అని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్‌లు తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమ అభివృద్ధి

- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్23 : సినీ పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందరూ బాగుండాలనే కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'సినీ పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి ఛైర్మన్ పదవి ఇస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని ఆలోచించి.. పరిశ్రమకు చెందిన ఒక కీలకమైన వ్యక్తికి ఇచ్చాం. దిల్ రాజు అనే వ్యక్తి ఇవాళ ఒక బ్రాండ్ మార్క్ లాంటివారు. ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు ఎంతో మంది ఉన్నారు. అంజయ్య ప్రభుత్వ హయాంలో సినీ ఇండస్ట్రీని హైదరాబాద్ తీసుకొచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా ప్రభుత్వం తరపున స్థలాన్ని కేటాయించాం. ప్రొడ్యూసర్ నుంచి మొదలు పెడితే కింది స్థాయి కార్మికుడి వరకు బాగుండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయాన్ని పోలీసులు స్పష్టంగా చెప్పారు. ఇది కేవలం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే జరిగిందని క్లారిటీగా విజువల్స్‌తో పోలీసులు వివరించారు. జైలు నుంచి బయటికొచ్చాక అల్లు అర్జున్ చట్టానికి కట్టుబడి ఉంటానని బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులను చేయడం లేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. థియేటర్ యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేయడం వాస్తవం.. కానీ అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవం అన్నారు.

# పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు

(మొదటి పేజీ తరువాయి..)

శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో ఙఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## సంధ్యా థియేటర్ ఘటన పోలీసుల వైఫల్యం

అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి..)

నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

# టిక్కెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు

(మొదటి పేజీ తరువాయి..)

షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొస్తామని అన్నారు. 'టికెట్ ధరల పెంపు, ప్రస్తుతం తారస్థాయికి చేరింది. రూ.1000 టికెట్ ధర అని చెప్పడంతో ప్రేక్షకుడు ముందుగానే సినిమాకు వెళ్లే యోచన చేయడం లేదు. రేటు తక్కువ ఉంటే, ప్రేక్షకులు బాగా వస్తారు. అమెరికా, చైనాలతో పోలిస్తే, భారత్‌లో సినిమా స్క్రీన్‌లు తగ్గిపోతున్నాయి. అమెరికాలో ముగ్గురు కలిసి సినిమా చూడాలంటే సుమారు 50 డాలర్లు ఖర్చవుతుందనుకుందాం. వారి సగటు వేతనం 5వేల డాలర్లు అనుకుంటే, అందులో ఒకశాతం మాత్రమే. కానీ, ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది. ఒక మధ్య తరగతి వ్యక్తి సగటు జీతం రూ.25వేలు అనుకుందాం. సినిమా చూడటానికి నలుగురున్న కుటుంబం వెళ్తే, రూ.1000 నుంచి రూ.1500 అవుతోంది. అంటే, జీతంలో ఐదారుశాతం సినిమా చూసినందుకు అయిపోతోంది. ఇక డబ్బులు ఉండటం లేదు. దీంతో చిన్న సినిమాలు చూడటానికి వాళ్లు థియేటర్‌కు రావటం లేదు. 'నిర్మాతలను మేం కోరేది ఒక్కటే.. ప్రేక్షకులు రెండు రకాలు.. డబ్బులున్న వాళ్లు మల్టీప్లెక్స్‌లో చూస్తారు. అక్కడి సౌకర్యాలకు అనుగుణంగా ధరలు పెంచుకోండి. మధ్యతరగతి వాళ్లు సింగిల్ స్క్రీన్‌లకు వస్తారు. ఇక్కడ టికెట్ ధర రూ.500 పెడితే ఎవరూ రావటం లేదు. పెంచిన టికెట్ ధరకు సరిపడా సౌకర్యాలు మా దగ్గర లేవు. దీంతో ప్రేక్షకులు తిట్టుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ స్క్రీన్ థియేటర్ల వాళ్లు సంతోషపడే నిర్ణయం తీసుకున్నారు' అని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గం పరిధిలోని 44 గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరరా వ్యవస్థకు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా సరిగా లేదన్న విషయం పల్లె పండుగ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ దృష్టికి గుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము తీసుకురాగా... రూ. 3.8 కోట్ల నిధులు కేటాయంచి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో పంచాయతీకి రూ. 4 లక్షల ఖర్చు చేసి ఫిల్టర్ బెడ్లు మార్పు చేశారు. 14 గ్రామాల పరిధిలో ఫిల్టర్ బెడ్ల మార్పు పక్రియ పూర్తి అయిన క్రమంలో సోమవారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మల్లాయపాలెం రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రం వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. స్టోరేజీ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లతోపాటు– 14 గ్రామాల్లో మరమ్మతులకు ముందు, తర్వాత నీటి నమూనాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయి పరిశీలన నిమిత్తం గుడివాడ నియోజకవర్గానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కి స్థానిక శాసనసభ్యులు వెనిగెండ్ల రాము ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ , జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.గుడివాడలో జనసేన, బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు.

## బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

సందర్భంగా సీఎం ఆదేశించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే.....వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ధి జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్లేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి.....న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనబీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అ÷-దదె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బ్జడెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బ్జడెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. 13 బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్ధులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్ కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. సీఆర్డీఏ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం కాగా..500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 2014-19 మధ్య విదేశాల్లో చదువుకున్న బీసీ విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 2024-25 బ్జడెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బీసీ భవనాల నిర్మాణాలకు 2016-17లో నాటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపథ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బీసీ నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బీసి భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్జడెట్ లో రూ.896.79 కోట్లు కేటాయిచింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. అయితే వీటిలో 4 భవనాల నిర్మాణం ప్రారంభం కాగా గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. నిలిచిపోయిన 4 కాపు భవనాలను కూడా పూర్తి చేసేందుకు అవసరమైన రూ.5.40 కోట్ల విడుదలకు సీఎం అంగీకారం తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మిణ్ కో-ఆపరేటివ్ ÷నాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించగా....ప్రతి సామాజిక వర్గానికి ఇలా కో-ఆపరేటివ్ ÷నాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్లు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని...ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సీఎం సూచించారు.ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లురాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బీసీ విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది. సామాజిక పింఛన్ల తనిఖీ జరపండి..అర్హులకే పింఛన్లు అందాలిసమీక్షలో సామాజిక పింఛన్ల పంపిణీ అంశంపైనా చర్చ జరిగింది. రాష్ట్రంలో దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లలో అనేక మంది అనర్హులు ఉన్నారని చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేలతో పాటు..అధికారుల నివేదికల్లో కూడా ఇదే అంశం స్పష్టం అవుతోంది. దీంతో పింఛన్ల తనిఖీ చేపట్టారు. దీనిపై సీఎం మాట్లాడుతూ....అర్హులకు అందరికీ పింఛన్లు, పథకాలు అందాలన్నది తమ ఉద్దేశమని...ఇదే సమయంలో అనర్హులకు ఫించన్లు ఇవ్వడం సరికాదని అన్నారు. ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అనే విషయం తేలాలంటే నిర్దిష్టమైన నిబంధనలు అమలవ్వాలన్నారు. అనర్హులను తొలగించేందుకు పూర్తి స్థాయిలో పింఛన్ల తనిఖీ చేపట్టాలన్నారు. పింఛన్ల తనిఖీ కార్యక్రమాన్ని కొందరు పింఛన్ల తొలగింపు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని...దీనిపై అర్హులైన వారు ఆందోళన పడాల్సిన పనిలేదని సీఎం భరోసా ఇచ్చారు. అర్హులకే సాయమనేది తమ విధానమని సీఎం చెప్పారు. మూడునెలల్లో దివ్యాంగుల పింఛన్లపై తనిఖీలు పూర్తి చెయ్యాలని...తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చే డాక్టర్లు, అధికారులు, సిబ్బందిపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఒక సారి తప్పుడు సర్టిఫికెట్ ఇస్తే....ఎప్పటికైనా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రూ.15,000 పెన్షన్ తీసుకుంటున్న 24 వేల మంది ఇంటికెళ్లి పరిశీలించాలని..వారు ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం సూచించారు. తప్పుడు సర్టిఫికెట్లతో ప్రభుత్వాన్ని మోసం చేస్తే సహించేది లేదన్నారు.

# పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విప్

## • అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి డిసెంబర్ 23, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణంలో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మొదట ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని మరియు రామ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయోధ్య నుండి పాదయాత్రగా తీసుకువచ్చిన శ్రీరామ చంద్రుడి పాదుకలను దర్శించుకున్నారు. అటు తర్వాత గోదావరి పరివాహక ప్రాంతాన్ని మరియు వేజ్, నన్ వేజ్ మార్కెట్ సముదాయాన్ని పరిశీలించి పారిశుద్ధ్య పనులుపైన అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. ధర్మపురి పట్టణంలో ఈ రోజు అధికారులు మరియు మండల నాయకులతో కలిసి పర్యటించడం జరిగిందని, గోదావరి నదిలో డ్రైనేజీ నీరు కలవకుండా ఎస్టీపీ నిర్మాణానికి పరిపాలన అనుమతుల కొరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అదే విధంగా కూరగాయలు అమ్మే వారికి ఇబ్బందులు కలగకుండా వేజ్ మరియు నాన్ వేజ్ మార్కెట్లో ఉన్న గద్దెలను కూడ కూల్చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు వసతి విషయంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అలయ అధికారులను ఆదేశించడం జరిగిందాని తెలిపారు. గత పాలకులు కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయక పనులు అసంపూర్తిగా ఉండిపోవడం జరిగిందని, దాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లులు విడుదల చేయిస్థామనీ, మాత శిశు ఆసుపత్రి మిగులు పనులను పూర్తి చేయించి త్వరలోనే ప్రారంభిస్తామని లక్ష్మణ్ కుమార్ వివరించారు. పట్టణంలో ని ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్ కావాలని కోరడం జరిగిందనీ, బస్ స్టాండ్ అవరలో కొంత స్థలం ఉందని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని దానికి కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామని అయోధ్య నుండి పాదయాత్రగా ధర్మపురి పుణ్య క్షేత్రానికి చేరుకున్న శ్రీరామ



చంద్రుడు పాదుకలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని వివరించారు. ఆ రామ చంద్రుడి మరియు లక్ష్మీ నరసింహ స్వామి వారి కృప కటాక్షాలు నియోజకవర్గ ప్రజానీకం పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, రామాలయ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో వారు ఎటువంటి కార్యక్రమం చేపట్టిన వారికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి

## - అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మంథని పట్టణానికి చెందిన ఏ. శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని, ఇతనిపై ఫిర్యాదు చేసినప్పటికీ సీఐ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం 6వ డివిజన్ కు చెందిన ఎం.లక్ష్మన్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, నాయందు దయ తలిచి దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా



గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేహాదానంకు సింగరేణి జీఎం అంగీకారం

## - సింగరేణి డే సందర్భంగా ప్రకటించిన జీఎం లలిత్ కుమార్
## - సదాశయ ఫౌండేషన్ కు అంగీకార పత్రం అందజేత
## - జీఎం స్ఫూర్తిదాయకమైన నిర్ణయంపై పలువురి ప్రశంసలు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** అన్ని దానాలోకెళ్ళ అవయవ దానం గొప్పదని రామగుండం సింగరేణి సంస్థ ఆర్జీ-1 జీఎం డి .లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం అర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ సోమవారం స్ఫూర్తదాయకమైన నిర్ణయం తీసుకున్నారు. గోదావరిఖని జవహర్ నగర్ లోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సదాశయ ఫౌండేషన్ స్టాల్ ను జీఎం సందర్శించారు. నేత్ర , అవయవ, శరీర దానంపై సదాశయ ఫౌండేషన్ ప్రతినిదులు చేస్తున్న కృషిని జీఎం అభినందించారు. సింగరేణిలో కూడా నేత్ర, అవయవ, శరీర దానాలపై మరింత అవగాహన కల్పించడానికి తనవంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ సంర్భంగా అప్పటికప్పుడే స్పందించిన జీఎం తన మరణానంతరం కూడా నేత్ర,



అవయవ, శరీరాన్ని దానం చేస్తానని సంతకం చేసిన అంగీకారం పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టీ.శ్రవణ్ కుమార్ కు అందజేశారు. మరణించిన తర్వాత అవయవాలు, దేహం మట్టిలో, నిప్పులో కలిసిపోకుండా ఇతరులకు పునర్జన్మ కల్పించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జీఎం పిలుపునిచ్చారు. జీఎం తీసుకున్న స్ఫూర్తదాయకమైన నిర్ణయాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిజీఎం కిరణ్ బాబు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిదులు రవీందర్, సుందర్, అన్నపూర్ణ, బోల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్,డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్, క్రీడా పోటీలలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, ఆరోగ్యానికి దోహద పడతాయని, క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్



**ధర్మపురి డిసెంబర్ 23, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు సోమవారం కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంబి నరసింహ మూర్తి, మరియు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు బోళ్ళ అపర్ణ ఆర్థిక సాయం



**మానకొండూరు (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి మండలంలోని చెంజర్లకు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ బోల్ల రాణా ప్రతాప్ కూతురు అపర్ణ తన తండ్రి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందజేశారు. అపర్ణ లండన్ లో ఉద్యోగం చేస్తున్న కారణంగా తన జీతం నుంచి 200 పౌండ్లు, భారత కరెన్సీ 21, 252/- రూపాయల నగదును తన సోదరుడు లెనిన్ ద్వారా ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్‌కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల అపర్ణకు ఉన్న దాతృత్వానికి ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన



**ముత్తారం.డిసెంబర్.23.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆసక్తికి అనుగుణంగా భవిష్యత్తును ఎంచుకోవాలని మెట్రిక్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత విద్యార్థులు ఎలాంటి కోర్సు తీసుకోవాలో అర్థం కాకా ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి ఈ అవకాశం ఉపయోగపడుతుందని భవిష్యత్తు పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ది క్రైమ్ న్యూస్ Crime News తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ప్రమాదంలో వివాహ వ్యవస్థ !

సంబంధాలు, కటుంబ, వివాహ వ్యవస్థలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తరచూ తమ తీర్పులలో కీలక వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జంటకు విడాకులు ఇచ్చే సమయంలో పెళ్లి బంధం గురించి సుప్రీంకోర్టు చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య వివాహ బంధం అనేది ఒకరిపై ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ జంట మధ్య నమ్మకం, సహచర్యం, వారిద్దరి మధ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని తెలిపింది. తన భర్త నుంచి తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన విడాకుల తీర్పును ఆ భార్య సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఆ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంటే కలిసి ఉండాలని ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేకపోయినా ఆ బంధం నిలబడదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక, విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు మరొక కేసులో చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది.

భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగం అవుతు న్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు




పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటు న్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగం అవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటిష్టంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉంది.

# సమభావంకు ఇల్లే పునాది కావాలి

వేల ఏళ్ల నాటి మను సంస్కృతి భారతీయ సమాజాన్ని నేటికీ పీడిస్తూనే వుంది. 'స్త్రీ ఎప్పుడూ తండ్రి, భర్త, కొడుకు సంరక్షణలోనే వుండాలని, వేధించి హింసించే భర్తను కూడా పూజించాలి' అనే పురుషాధిక్య భావజాలాన్ని నేడు కూడా చలామణీ చేసేందుకు మనువాదులు యత్నిస్తున్నారు. దానికి నిదర్శనమే నేటికీ కొనసాగుతోన్న లింగ వివక్ష. స్త్రీ పట్ల సమాజం ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తోందో తెలుపుతూ? 'నువ్వు ఆడదానివి, గీత దాటకూడని దానివి, మచ్చపడితే మాయని దానివి' అంటుందని చెబుతారు అబ్బూరి ఛాయాదేవి. ఈ మచ్చలు, గీతలు స్త్రీలకే గాని పురుషులకు లేవంటుందీ సమాజం. ఈ సమాజంలో అమ్మాయిలకు అడుగడుగునా అవరోధాలే.. వారి కదలికలపై ఎన్నో ఆంక్షలు, నిర్బంధాలు. పాప-బాబు, అమ్మాయి-అబ్బాయి, మహిళ-పురుషుడు అన్న ఈ పదాల మధ్య గీతలు చెరిపేసి, సమానం అని చెప్పాలనుకున్నా, పురుషాధిపత్య భావజాలం ఏదోఒక రూపంలో మొలకెత్తుతూనే వుంది. ఇంట్లో కనీసం ఒక్క మగపిల్లాడైనా వుండాలని కోరుకునే భావన బలంగా వేళ్లూనుకుని వుంది. అమ్మాయిలైతే పెళ్లి తర్వాత అత్తవారింటికి వెళ్లిపోతారు, అదే అబ్బాయిలైతే వృద్ధాప్యంలో తమను చూసుకుంటారని, అండగా వుంటారని తల్లిదండ్రులు భావిస్తుంటారు. కానీ, కొడుకు కంటే కూతురే నయమని అనుభవం చెబుతోంది. సమాజం అన్ని రంగాల్లోనూ మారుతున్నా అమ్మాయిలు-అబ్బాయిల పెంపకం విషయంలో మాత్రం పెద్దగా మారలేదు. కుటుంబానికి స్త్రీ పురుషుల ఇద్దరి అవసరం ఉంటుంది. బండికి రెండు చక్రాల వంటి వారు. కానీ సమాజం వారిని వేరు చేసి చూస్తె?ంది. ఈ తరహా



విభజన ప్రాథమిక పాఠ్యాంశాల నుంచి సాహిత్యం వరకూ, సీరియళ్ల నుంచి సినిమాల వరకూ అబ్బాయిలకు ప్రాధాన్యతనివ్వడం చూస్తూనే వున్నాం. విద్యలోనూ వివక్షతే. మగపిల్లలను బయట చదువులకు పంపించే తల్లిదండ్రులు ఆడపిల్లలను పంపడానికి సంకోచిస్తారు. ఎవరో ఒకరినే చదివించాల్సిన పరిస్థితివుంటే అబ్బాయిలకే ప్రాధాన్యతనిస్తారు. పిల్లల పుట్టుక దగ్గర నుంచి పెంపకం వరకూ ఈ వివక్ష అడుగడుగునా కొనసాగుతూనే వుంది. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే పిండ దశలోనే అంతమొంది స్తున్నారు. 'జనాభా లెక్కల్లో స్త్రీలకంటే పురుషుల సంఖ్యే ఎక్కువ' అని కేంద్ర ప్రభుత్వం గత వందేళ్లుగా నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా పురుషాధిపత్య భావజాల ఫలితమే. స్త్రీలను మగవారు తక్కవ చేసి చూడటం ఇంటి నుంచే మొదలవుతుంది. కాబట్టి ముందు తల్లులు మారాలి. అమ్మాయిల పట్ల కఠినత్వం కాకుండా, మార్థవం అబ్బాయిల్లో జీర్ణించుకునేలా పెంచడం తల్లిదం డ్రుల బాధ్యత. అమ్మాయి, అబ్బాయి సమానమేనన్న భావన ఇంటి నుంచి, చిన్న వయసు నుంచే మొదలవ్వాలి. అది తల్లిదండ్రుల బాధ్యత. ఇంటర్నెట్ యుగంలో సోషల్‌మీడియా, ఏఐ వంటి మాధ్యమాలు అందుబాటులో వున్న నేపథ్యంలో టీనేజ్ పిల్లల భావోద్వేగాలను నిశితంగా గమనిస్తుండాలి. ఒకవైపు కార్పొరేటీరణ, మరోవైపు మనువాదం నేర్పిన సనాతనధర్మం పురుష మెదళ్లలో చెత్తలా పేరుకుపోతోంది. ఈ చెత్తను తొలగించే బాధ్యత ఇంట్లో తల్లిదండ్రులది, పాఠశాలలో ఉపాధ్యాయులది. ఇంట్లో తల్లిని, చెల్లినీ గౌరవించడం నేర్పాలి. బయటి స్త్రీలకు కూడా అంతే గౌరవ మర్యాదలివ్వాలి. పాఠ్యాంశాల్లోనూ అమ్మాయి-అబ్బాయి సమానమన్న భావన పాదుకొల్పా లి. ఆ దిశగా అబ్బాయిలను పెంచాలి. వారి మానసిక వికాసానికి తోడ్పడాలి. వంట చేయడం, ఇల్లు తుడవడం వంటివి కేవలం అమ్మాయిల పని మాత్రమే కాదు, అబ్బాయిలూ నేర్వాలన్న విజ్ఞత తల్లిదండ్రులే నేర్పాలి. ఇంటి పనంటే ఇంతులది కాదని చెప్పాలి. అమ్మాయిలతో పాటు అబ్బాయికీ అంట్లు తోమడం అలవాటు చేయాలి. అబ్బాయిల పెంపకంలో ఈ తరహా మార్పు అత్యవసరం.

# కడప కార్పోరేషన్‌లో రసాభాస

**ఎమ్మెల్యే మాధవీరెడ్డికి కుర్చీ లేకుండా అవమానం**

**మేయర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే**

**మహిళను అవమనపర్చడం దారుణమని నిరసన**

**నిలుచునే సమావేశంలో ఎమ్మెల్యే మాధవి ప్రసంగం**

**వైకాపా, టిడిపి శ్రేణుల పరస్పర విమర్శలతో ఉద్రిక్తత**

**ముందుజాగ్రత్తగా 144 సెక్షన్ విధించిన పోలీసులు**

కడప,డిసెంబర్23 : కడప నగర కార్పోరేషన్ సర్వసభ్య సమావేశం వేళ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుర్చీ వ్యవహారంతో గందరగోళం నెలకొంది. సమావేశంలో ఎమ్ఎల్యే మాధవీరెడ్డికి కుర్చీ వేయకపోవడంతో టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగారు దీంతో అక్కడ కొంత ఉద్రిక్తత ఏర్పడింది. సమావేశానికి ముందే కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మేయర్ డౌన్ డౌన్ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్‌సీపీ పాలక వర్గం, కడప ఎమ్మెల్యే మాధవి మధ్య కుర్చీ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో మేయర్, ఎమ్మెల్యేమాటల యుద్ధం జరిగింది. కాగా కడప కార్పొరేషన్‌లో తనకు కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిలబడే నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేషన్ గేటు బయట టీడీపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మహిళలను గౌరవించాలని ఎమ్మెల్యేకు మద్దతుగా వారు ఆందోళనకు దిగారు. జయశ్రీ పేరుతో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నది ఎవరని మాధవి రెడ్డి ప్రశ్నించారు. గందరగోళం నేపథ్యంలో మేయర్ పోడియం వద్ద వైఎస్సార్‌సీపీ, టీడీపీ కార్పొరేటర్లు బైఠాయించి నిరసన చేపట్టారు. గతంలో కూడా కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. మేయర్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే మాధవి రెడ్డికి కుర్చీ వేయకుండా అవమానించారు. ఇప్పుడు కూడా ఆమె నిరసన తెలుపుతూ నిల్చొని మాట్లాడుతుండగా మేయర్ సురేశ్, కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మాట్లాడే అవకాశం తనకు ఉందని మాధవి అన్నారు.గత సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ మేయర్ తనకు కుర్చీ వేయకుండా అవమానించారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా సమావేశాలకు ముందు కార్పొరేషన్ ఆఫీసు వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. కడప కార్పొరేషన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. కాగా ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో 8 మంది కార్పోరేటర్లు చేరారు. సోమవారం ఉదయం 11 గంటలకు నగర కార్పోరేషన్ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో కూడా ఎమ్మెల్యే మాధవి రెడ్డికి మేయర్ చాంబర్‌లో కుర్చీ వేయలేదు. మేయర్ సురేష్ బాబు, మాధవి రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. మహిళను అవమానిస్తారా.. ఇక్కడ కుర్చీ మీరు లాగేసినా ప్రజలు తనకు కుర్చీ ఇచ్చారని, కుర్చీల కోసం పోరాడాల్సిన అవసరం తనకు లేదని ఎమ్మెల్యే అన్నారు. సమావేశమంతా నిల్చొని మాట్లాడే శక్తి తనకుందన్నారు. మేయర్‌కు ఈ సలహా ఎవరు ఇచ్చారో తెలియదు కానీ, కడప నియోజక వర్గంలోని మహిళలను అవమానిస్తే.. వాళ్ల నాయకుడు సంతోషిస్తాడో.. లేకపోతే మేయర్, కార్పొరేటర్ల కుర్చీలు తీసివేస్తారేమో అన్న భయం పట్టుకుందో తెలియదుగానీ కుర్చీలాట మొదలెట్టారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ క్రమంలో సమావేశంలో గందరగోళం నెలకొంది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ, మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. దీంతో కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. సమావేశానికి హాజరైన స్థానిక తెదేపా ఎమ్మెల్యే మాధవీరెడ్డికి వేదికపై కుర్చీ ఏర్పాటు చేయలేదు. దీంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ ఇలాగే చేశారంటూ మండిపడ్డారు.ఈ సందర్భంగా మాధవీరెడ్డి మాట్లాడుతూ వైకాపాకు చెందిన మేయర్ సురేశ్‌బాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మహిళను మేయర్ అవమానపరుస్తున్నారు. మహిళను అవమానిస్తే మీ నాయకుడు సంతోషిస్తారేమో. తన కుర్చీని లాగేస్తారని మేయర్ భయపడుతున్నట్లున్నారు. అందుకే ఆయన కుర్చీలాట ఆడుతున్నారు. విచక్షణాధికారం ఉందని మేయర్ విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఆయనకు మహిళలంటే చిన్నచూపు. అందుకే మహిళలను నిలబెట్టారు. వైకాపా పాలనలో కుడి, ఎడమ వైపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేలకు కుర్చీ వేయకపోవడంలో ఆంతర్యమేంటి? కడప అభివృద్ధిని కుంటుపరిచారు. ఇక్కడ జరిగిన అవినీతిపై మాట్లాడాలి. అవినీతిపై చర్చిస్తారనే సమావేశాలు జరగకుండా చేస్తున్నారు' అని మాధవీరెడ్డి విమర్శించారు. ఈ క్రమంలో మేయర్ సురేశ్ బాబు, ఎమ్మెల్యే మాధవీరెడ్డికి మధ్య వాదోపవాదాలు సాగాయి. కుర్చీ లేకపోవడంతో ఎమ్మెల్యే నిలబడే ఉన్నారు. మేయర్ కుర్చీకి ఒక వైపు తెదేపా, మరో వైపు వైకాపా కార్పొరేటర్లు నిల్చొని నిరసన తెలిపారు. మేయర్ కుర్చీ వెనక ఇరుపక్షాల వాదోపవాదనలు సాగాయి. పోటాపోటీ నినాదాలతో సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. తెదేపా, వైకాపా కార్పొరేటర్ల మధ్య తోపులాట చోటుచేసుకుంది. మేయర్‌కు క్షమాపణ చెప్పాలంటూ వైకాపా కార్పొరేటర్లు కింద బైఠాయించి నిరసన తెలిపారు. ఇదే సందర్భంగా సమావేశానికి ఆటంకం కలిగిస్తున్నారంటూ వైకాపా నుంచి తెదేపాలోకి వెళ్లిన ఏడుగురు కార్పొరేటర్లను సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ సురేశ్‌బాబు ప్రకటించారు. వైకాపా కార్పొరేటర్లను కూడా సస్పెండ్ చేయాలని తెదేపా సభ్యులు డిమాండ్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యేకు కుర్చీ ఇవ్వకపోవడంతో నగరపాలక సంస్థ కార్యాలయం బయట ఆమె వెంట వచ్చిన కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. మేయర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. మహిళను గౌరవించాలని డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయ పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు.

# డ్యామిట్.. కథ అడ్డం తిరిగింది!




తెలంగాణలో ఇకపై ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవు. సినిమా టికెట్ల ధరలూ పెంచేది లేదని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ఈ ప్రకటన ఎందుకు చేశారో కూడా తెలిసిందే. ఇప్పుడు ఈ అంశమే తెలుగు రాష్ట్రాలలో హట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన.. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్.. తరువాత సినీ స్టార్ల ఇళ్లపై దాడులు ఇటు ఇండస్ట్రీలో, అటు జనంలో కూడా చర్చనీయంగా మారాచి. టికెట్ రేట్లు పెంచేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు.డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన పుష్ప2 సినిమాకు ఏ ప్రభుత్వమూ ఇవ్వని విధంగా తెలంగాణ సర్కారు టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చింది. అంతేకాదు, విడుదలకు ముందు రోజు అంటే డిసెంబరు 4న పెయిడ్ ప్రీమియర్ షోలకూ అనుమతి ఇచ్చింది. సదరు షోకు టికెట్ ధరకు అదనంగా రూ.800 పెంచుకునేలా వెసులుబాటు కల్పించింది. దీంతో సాధారణ థియేటర్‌లో టికెట్ ధర రూ.1000 దాటిపోగా, మల్టీప్లెక్స్‌లలో పన్నులతో కలిపి రూ.1200లకు పైనే అయింది. అలాగే, విడుదలైన రోజు నుంచి నాలుగు రోజులు ఒక్కో టికెట్ ధర దాదాపు రూ.500 వరకూ ఉంది. దీంతో 'పుష్ప2' భారీగా వసూళ్లు రాబట్టింది. తొలి రోజు అత్యధికంగా రూ.294 కోట్లు వసూలు చేసి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే రూ.1500 కోట్లకు పైగా వసూలు చేసిందని అంటున్నారు. ఇక్కడి వరకూ బాగానే ఉంది. తరువాతే డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగానే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు కూడా వచ్చారు. ఈ ఘటనపై ప్రతి పక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయటం, అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి సినీతారలు క్యూ కట్టడం వంటి ఘటనలపైనా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలోనే అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటన, తదనంతర పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. థియేటర్ వద్ద జరిగిన విషాదకర ఘటన విషయంలో అల్లు అర్జున్ సహా, సినీ ప్రముఖులు కనీసం మానవీయ కోణంలోనూ స్పందించలేదని అన్నారు. సామాన్యుల ప్రాణాలు పోతున్నా సరే ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటే మాత్రం కుదరదని స్పష్టంచేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ విషయాన్నే ధ్రువీకరించారు. దీంతో రాబోయే సంక్రాంతి సినిమాలపై ప్రభుత్వ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది.సంక్రాంతికి వినోదాల విందును పంచడానికి పలు చిత్రాలు రెడీ అయ్యాయి. ఈ ముగ్గుల పండగకు మొదటగా ప్రేక్షకులను పలకరించే చిత్రం 'గేమ్ ఛేంజర్'. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జనవరి 10న విడుదల కానుంది. దాదాపు రూ.450 కోట్ల భారీ బ్జడెట్‌తో దిల్‌రాజు ఈ మూవీని నిర్మించారు. 'పుష్ప2'కు ఇచ్చినట్లే స్పెషల్ ప్రీమియర్‌కు అనుమతి లభిస్తుందని, టికెట్ ధరల పెంపుతో పాటు, బెనిఫిట్ షోలకు అనుమతి వస్తుందని చిత్ర బృందం అందుకు తగిన ఏర్పాట్లకు సిద్ధమవుతూ వస్తోంది. 'పుష్ప2'ను దాటేలా వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని అంచనాలు కూడా వేశారు. అయితే, ఇప్పుడు తెలంగాణ సర్కారు ప్రకటనతో 'గేమ్ ఛేంజర్' వసూళ్లు తారుమారయ్యే పరిస్థితి నెలకొంది. బెనిఫిట్ షోల సంగతి పక్కన పెడితే, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని ప్రభుత్వం చెప్పడం ఒకరకంగా షాక్ ఇచ్చినట్లే. మరోవైపు అటు సీఎం ప్రకటన, ఇటు అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌తో ఈ అంశం మరింత హీటెక్కింది. ఈ పరిస్థితుల్లో టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చే అవకాశం లేనట్లే. 'గేమ్ ఛేంజర్'తో పాటు ఈ సంక్రాంతి బరిలోకి దిగనున్న మారో మూవీ 'డాకూ మహారాజ్'. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ మూవీ టికెట్ ధరల పెంపునకు కూడా అవకాశం ఉంటుందని భావించారు. తాజా నిర్ణయంతో వసూళు ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం లేదంటున్నారు. బాలకృష్ణ గత చిత్రం 'భగవంత్ కేసరి' ఫుల్ రన్‌లో దాదాపు రూ.130 కోట్లు వసూలు చేసింది అప్పుడు టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉన్నాయి. ఇప్పుడు అవేవీ లేకుండా ఆ మార్కును అందుకోవడం కష్టంగా కనిపిస్తోంది. వీటితో పాటు వస్తున్న మరో మీడియం బ్జడెట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది మాస్ మూవీ కాదు. పక్కా కుటుంబ ప్రేక్షకులే లక్ష్యంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఇది రాబోతోంది. ప్రీమియర్, బెనిఫిట్ షోలు లేకపోయినా, టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు ఉంటుందని భావించారు. ఈ మూవీకి కూడా దిల్‌రాజు నిర్మాత కావడం విశేషం. ప్రభుత్వం నిర్ణయంతో దీనిపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇండస్ట్రీ లెక్కలు తారుమారు చేయనున్న ప్రభుత్వం నిర్ణయంపై సినీ పెద్దలు ఎలా స్పందిస్తారో చూడాలి. మరోవైపు తెలంగాణ సర్కారు బాటలోనే ఏపీ ప్రభుత్వం నడుస్తుందా? సంక్రాంతి సినిమాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం ఆసక్తిని రేపుతోంది.

# గ్రామ పంచాయితీ సిబ్బందిని ఆందరిని

# పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

## - ఈ నెల 27,28 తేదీలలో టోకెన్ సమ్మె - తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ (సిఐటియు) పెద్దపల్లి జిల్లా కమిటీ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీఓ నెం. 51 సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. బకాయి వేతనాల చెల్లించాలని తదితర సమస్యలపైన సోమవారం డిపిఓ పెద్దపల్లి జిల్లా గారికి వినతి పత్రం అందజేసారు. అనంతరం సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్, ఎండి ఖాజా లు మాట్లాడుతూ. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామ పంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాల జెవిసితో చర్చలు జరపాలని డిసంబర్ 6న ప్రభుత్వనికి విన్నవించినప్పటికి ఏమాత్రం సమస్యలపైన దృష్టి పెట్టనందున సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన - పోరాటాలతో పాటుగా దిశంబర్ 27-28 తేదిలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మెకు వెళ్ళుతున్నామని అన్నారు. అయినప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే 2025 జనవరి 4 తరువాత ఏరోజునుండైన నిరవధిక సమ్మెకు సిద్ధమౌతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ



ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంతధామాలు, డ్రైవర్లు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. 2018 సం౹ఎలో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/-లకు పెంచింది. వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏపనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనులపై వారికి నైపుణ్యం లేక అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కులేక రోడ్డున పడ్డాయి. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటయు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**జమ్మికుంట డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలోని ఆబాదీ జమ్మికుంటలో గల సెయింట్ థామస్ స్కూల్లో సోమవారం కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ శరన్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ గోపు థామస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏసు ప్రభువు జీవిత చరిత్రను కళా నృత్య రూప ప్రదర్శనలతోఅలరించారు. ఈకార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులు. విద్యార్థులుపాల్గొన్నారు.

# ఏజీపీగా గుర్రం శ్రీనివాస్ గౌడ్

**హుజురాబాద్ డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ కోర్టు ఆదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ని నియమిస్తూ ప్రభుత్వ లీగల్ అఫెర్స్ సెక్రటరీ జీవో ఆర్.టి నెంబర్ 852, తేదీ 18.12.224 ద్వారా ఉత్తర్వులు జారీచేయగా తదనుగుణంగా జిల్లా కలెక్టర్ పమెల్లా సత్పతి సి3/1632/224, తేదీ 23.12.2024 ఉత్తర్వులు జారీచేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారు. శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ గతంలో కూడా రెండు పర్యాయాలు ఏజీపీగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రవాణా మరియు బి.సి సంక్షేమ శాఖ



మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ నియామకం పట్ల హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, న్యాయవాదులు గౌరు సమ్మిరెడ్డి, టి.సాయన్న, ముక్కెర రాజు, జి. లక్ష్మణమూర్తి,బండి కళాధర్ పి.శ్రీధర్ బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

## - దేశానికి వెన్నుముక రైతు వారి ఆత్మ గౌరవాన్ని పెంచాలి

## - పొలం బాట పట్టిన ఆల్ఫోర్స్ విద్యార్థులు - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్ డిసెంబర్ 23( ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతులు ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే ఆల్ఫోర్స్ విద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా



చూపించడం జరిగిందన్నారు. రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం రైతులు బండ మాధవి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సన్మానం...



**జమ్మికుంట డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కాటన్ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం రైతులను శాలువాల తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది, అర్తి దారులు, ఖరీదు దారులు, గుమస్తాలు, హమాలి కార్మికులు, దాడువైలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## - భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు



చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ... రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు ఇండ్లు లేక ఎందరో ఉన్నారని,ఇల్లు నిర్మించే కార్మికులకే సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కూలీల వలన సొంత ఊళ్ళలో పని దొరకక వారి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. భవన కార్మికులు నిర్మించే నిర్మాణాలతో సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బాగోగులు చూసుకోవాలన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సొంత భూమి ఉన్న నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

# బినామి పట్టాలనిను రద్దుచేసి

# నిరుపేద రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్

## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

## - యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాబు యాదవ్.

**భూపాలపల్లి. డిసెంబర్ - 23 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ జిల్లా భూపాలపల్లి పలిమెల మండలంలో పలిమెల, బోడాయి గూడెం, సర్వాయిపేట గ్రామాల్లో ఉన్న రైతుల యొక్క భూమి అక్రమంగా డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ పేరట మూడు గ్రామాల రైతుల భూములను ప్రభుత్వం రైతులకు తెలవకుండా 110 ఎకరాలు భూమినిపట్టా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 100 సంవత్సరాలుగా ఈ భూమిని కాస్తు చేసుకుంటూ మా తాతలు, మా తండ్రులు, మేము కాస్తు చేస్తున్నాం మా కుటుంబాలు ఈ భూమి మీదనే ఆధారపడి జీవిస్తున్నాం మాకు తెలవకుండానే 110 ఎకరాల భూమిఅక్రమ దారుల పేరిట పట్టాయిందని తెలవగానే బిత్తర పోయాం అని అన్నారు 2006 -2008లో పట్టాలు చేస్తామని అప్పటినుండి నాయకులు అంటున్నారు తప్ప పట్టాలు చేసిన దాఖలు కనబడలేదు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే పాషా దొర పేరు మీద అక్రమంగా పట్టాలు చేసుకుని బినామీ పేరట నాయకులు సిమెంట్ ఫ్యాక్టరీకి అప్పనంగా కట్టబెట్టినారని, కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,పది సంవత్సరాలుగా వాళ్లు కూడామమ్మల్ని మోసం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాస్తు లో ఉన్న మూడు గ్రామాల ఎస్సీ,ఎస్టీ, బీసీ నిరుపేదలకు



తక్షణమే అక్రమ పట్టాలని రద్దుచేసి వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్, కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని టిఆర్ఎస్, రెండు ప్రభుత్వాలు మోసం చేసినాయని బిజెపి, ఒక్కరి మీద ఒక్కరు ఆరోపణలు చేసుకుంటూ చేతులు దులుపుకుంటున్నారని, నిరుపేదల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు తాసిల్దారును సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్న ప్రభుత్వం నిరుపేదల పట్ల ఆలోచన చేయకపోవడంలో అంతర్యం ఏమిటి? అని ప్రశ్నిస్తున్నాం అని అన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ నిరుపేదలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని వాళ్ళ ఓట్లు వేయించుకొని అధికారంలోకివస్తున్నారు కానీ వాళ్ళ సమస్యల పట్ల స్పందించిన దాఖలలు కానరావడం లేదన్నారు. నిరుపేదల భూములు వాళ్లకే పట్టాలను ఇచ్చేంతవరకు వాళ్లందర్నీ సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తాం అని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి అక్రమ పట్టాలను రద్దుచేసి సాగులో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దయ్యం పోశయ్య, కిరణ్, వెంకటేష్,కుమ్మరి శ్రీనివాస్, మధునయ్య, లచ్చయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్, రాజు పాల్గొన్నారు.

# పివి సేవలు చిరస్మరణీయం...


## - యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్




**జమ్మికుంట, డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని గాంధీ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, దివంగత ప్రధాని పి.వి నరసింహారావు గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత ప్రధాని పి.వి నరసింహారావు గ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పి.వి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పివి నరసింహారావు దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి ది అని నాయకులు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర పీవీ ది. భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర అని నాయకులు గుర్తు చేశారు. దేవి గారి సేవల్ని వారి ఆలోచన విధానాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని ముందు తరాలకు తెలియజేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పండుగ కాంగ్రెస్ ప్రభుత్వం...

## - జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపిన వొడితల ప్రణవ్...



**హుజురాబాద్ డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో రైతులతో కాసేపు మాట్లాడారు, ప్రణవ్ కు రైతులు నాగలిని బహుకరించారు.గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని,అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని, అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్స్ మహిళా కార్మికుల వేతనాలు పెంచాలి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**సుల్తానాబాద్, డిసెంబర్ 23( ది క్రైమ్ న్యూస్ ):** రైస్ మిల్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతనాలు పెంచాలని, సోమవారం సుల్తానాబాద్ రైస్ మిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు కు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ సుల్తానాబాద్ రైస్ మిల్స్ లలో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతన ఒప్పందం జరిగి 3 సంవత్సరాలు గడుస్తోందని, ఈ కాలంలో నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న వేతనంపై రోజుకు 250 వేతన%శీ% పెంచాలని, భారదాన ఘట్టాలకు ప్రస్తుతం ఉన్న రేటు పై 20 రూపాయలు పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, సెలవులు, బోనస్ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, మహిళా కార్మికులకు ప్రత్యేక వాష్ రూమ్స్ పని స్థలాల్లో ఏర్పాటు చేయాలని, వాషింగ్ అలవెన్సు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వానికి అందజేయడం జరిగిందని, ఈ డిమాండ్ నోటీస్ పై త్వరలోనే యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి ఆమోదయోగ్యమైన ఒప్పందం చేసుకుందామని యజమానులు స్పందించారని అన్నారు. కావున రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారంకోసం జరిగే కృషిలో రైస్ మిల్లు లో పనిచేస్తున్న మహిళా కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ మహిళ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గున్నాల అన్నపూర్ణ కార్యదర్శి. తోడిచెర్ల స్వరూప. న్యాతరి లక్ష్మి. వెంకటమ్మ. శోభ. రమ. సునీత. ఈశ్వరమ్మ. లచ్చమ్మ. పద్మ. ఐలమ్మ. లత. మంగ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలి: విప్ లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి డిసెంబర్ 23, (ది క్రైమ్ న్యూస్):** అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చెయ్యాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ధర్మపురి పట్టణ కేంద్రంలో సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బెస్తవాడలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయవలసిందిగా అధికారులకు సూచించారు. అదేవిధంగా లబ్ధిదారులు కూడా సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించి అధికారులకు పూర్తి వివరాలు అందించాల్సిందిగా కోరారు. ఈసర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ఐకెపిల బాట పట్టిన విద్యార్థులు, ఉపాధ్యాయులు





**ముత్తారం.డిసెంబర్.23.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని మచ్చుపేట,లక్కారం గ్రామాలలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రామగిరి మండలంలోని కల్వచర్లలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు భారతదేశ 5 వ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123వ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, వారు లేకపోతే మన భారతదేశ పరిస్థితులు ఎలా ఉండేవో అను అంశం పై అలాగే రైతులు చేసే వివిధ పంటల గురించి వివరించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని దేశానికే వెన్నెముక రైతు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్,డైరెక్టర్ రంజిత్ రెడ్డి,ముత్తారం మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి,మచ్చుపేట మాజీ సర్పంచ్ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పరకాల మండల అత్యవసర సమావేశం బొట్ల భాస్కర్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్ హాజరై మాట్లాడారు.. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో డ్రైవర్లకు ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికే కాకుండా నెల నెలకు 12 వేల రూ,లు ఇవ్వాలని ఆత్మహత్య కు పాల్పడిన ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకొని 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని,ఆటో భీమా ఏర్పాటు చేయాలని,8000 ఉన్న ఇన్సూరెన్స్ ను వెయ్యి రూ.లకే తగ్గించాలని, రెండు రోజుల క్రితం పొన్నం ప్రభాకర్ రెవిన్యూ మినిస్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ వల్ల ఆటోలకు నష్టం లేదు అనడం చాలా బాధాకరమని రాష్ట్ర అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆటో సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాం దృష్టి పెట్టి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పరకాల నియోజకవర్గం ఇన్చార్జిగా బొట్ల భాస్కర్ ను కో ఇంచార్జిగా చిలువేరు నరేష్ను నియమించినట్లు మంద రవికుమార్ తెలిపారు.

# రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ప్రభుత్వ ప్రేమ విందు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో సోమవారం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం అధికారికంగా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలకు రెవెన్యూ అధికారులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హజరై కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...... ప్రేమ భావాన్ని, సేవాతత్పరతన, క్షమాగుణాన్ని ఆచరిస్తూ మనిషి సన్మార్గంలో నడవాలన్నారు.క్రిస్మస్ పండుగతో క్రైస్తవులకు ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెలకొనడంతో పాటు సమాజంలో సామరస్యం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆకాక్షించారు.అనంతరం కార్యక్రమానికి వచ్చిన క్రైస్తవులకు ప్రభుత్వం తరుపున ప్రేమవిందును ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కవ్వంపల్లి క్రైస్తవులకు స్వయంగా వడ్డించారు.కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, శంకరపట్నం తహసీల్దార్ బత్తుల భాస్కర్, ఇల్లంతకుంట తహసీల్దార్ ఫారుఖ్, గన్నేరువరం తహసీల్దార్ నరేందర్, మానకొండూర్ డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్ఐ సతీష్, పాస్టర్లు సామ్యేల్, ఇషాక్ తోపాటు రాజిరెడ్డి, జాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరుల మాగాణి సింగరేణి

## వేలాది మందికి ఉపాధి కల్పించే కల్పవల్లి

### ఆర్.జీ-త్రీ ఏ.పి.ఏ.లో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:- సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం జి.యం.కార్యాలయంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి.-త్రీ జి.యం. నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడా ప్రాంగణం ఏరియా లోని వివిధ గనులు, విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి తిలకించారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. స్థానిక కళాకారులు జానపద, సినీ గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సేవా సభ్యులు జానపద, సినిమా గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, అధికారులు పి.శ్రీనివాసులు, వై.విజయశేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వరరావు, జే.రాజశేఖర్, రాజేంద్రకుమార్, సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# బీజేపీ...కాంగ్రెస్‌లు అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలే

**- ఢిల్లీలో బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే వాడుకుంటాండ్లు - మంథనిలో అంబేద్కర్ గురించి మాట్లాడరు... పేరు ఎత్తరు - కాంగ్రెస్‌లో బహుజనులాంతా బ్రాహ్మణులు అవుతాండ్లు - ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటాం - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:-** బారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్‌లో కేంద్రహోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించిమాట్లాడిన తీరును ఖండిస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన మనసులోని మాటను బయటపెట్టినట్లుగా బావిస్తున్నట్లు చెప్పారు. ఎప్పుడు అవకాశం దొరికినా బీజేపీ,కాంగ్రెస్‌లు ఓట్ల కోసం అంబేద్కర్‌ను వాడుకున్నారని, ఓట్ల తర్వాత అవమానించిన అనేక విషయాలను చూశామన్నారు. కేంద్ర హెూమంత్రి వ్యవహారంపై ఢిల్లీలో ప్రియాంక, రాహుల్ గాంధీలు బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే మళ్లీ అంబేద్కర్‌ను వాడుకుంటున్నారని ఆయన అన్నారు. అయితే మంథనిలో మాత్రంకాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి మాట్లాడరని, ఆయనపేరుఎత్తరని ఎద్దేవా చేశారు.మంథనిలోని కాంగ్రెస్‌లో ఉన్న బహుజనులంతా బ్రాహ్మణులు అయ్యారని ఆయన విమర్శించారు. దేశంలోని 140కోట్ల ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి ఓటు హక్కు కల్పించి ప్రజాసామ్య వ్యవస్థలో గౌరవం ఇచ్చిన మహనీయుడికి కనీస గుర్తింపు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించాలంటే అనేక షరతులు పెట్టారని, అంబేద్కర్ మాత్రం అట్టడుగు వర్గాలకు కూడా ఓటు హక్కు ఉండాలని కొట్లాడి ఓటు హక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మంథని ప్రాంతంలో ఏ మహనీయుడు గౌరవించబడటం లేదని, కేవలం ఒక్క కుటుంబానికి చెందిన ఇద్దరు తప్ప ఎవరిని గౌరవించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కాకాలాంటి నాయకుడికి సైతం గౌరవం దక్కడం లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యంగంలోని అర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సిద్దించిందని, నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పూర్తిగా అమలు అయిందని ఆనాడు ముఖ్యమంత్రికేసీఆర్ అంబేద్కర్‌కు గౌరవం దక్కేలా 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఈ చరిత్ర బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. తమకు ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటామని, మరోటి అనమని శపతం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తామని

---

# ఉత్తమ రైతుకు సన్మానం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** జాతీయ రైతు దినోత్సవం సిద్దిపేట జిల్లా ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ పదవ వార్షికోత్సవ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. ప్రొఫెసరు దండా రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆక్స్ ఫార్డ్ యూకే సైనో క్యాప్చర్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డా. ప్రొ.ఉమా శంకర్ సాగరం చేతుల మీదుగా ఉత్తమ రైతు వేముల వెంకటేశ్వర్లు దంపతులను సన్మానించడం జరిగింది. వేముల వెంకటేశ్వర్లు ఈ మధ్యలోనే ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడికరీంనగర్ ఉత్తమ రైతుగా గుర్తింపబడి మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇఇఓఆర్ డైరెక్టర్ డా. ఆర్ కె మాతూర్, రిజిస్ట్రార్ ఏ.భగవాన్ లతో పాటు రత్నాపూర్ కేవీకే సైంటిస్ట్ డా.అమనగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఆదర్శలో అలరించిన జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**- గ్రామ రైతులకు ఘన సన్మానం**

**- ఆకట్టుకున్న ఆదర్శ అగ్రి ఎక్స్ పో**







**భూపాలపల్లి. డిసెంబర్ 23 ( ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో సోమవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని రైతులను సాదరంగా స్వాగతించి అన్నదాతల జౌన్నత్యాన్ని చాటి చెపుతూ రైతుల పట్ల సమాజంలో గౌరవం నింపేలా వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. రైతులతో విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు సాగు చేసే విధానం, ఎదుర్కొనే సమస్యలు, రైతులకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు పట్ల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆలోచింపజేశాయి. విద్యార్థులే రైతులుగా మారి పంట సాగు మొదలు నుంచి మార్కెట్ కు పంటను తీసుకెళ్లే వరకు అన్నదాతలు పడే కష్టాన్ని కన్నులకు కట్టినట్లు చూపిస్తూ పంట ఉత్పత్తులు, కూరగాయలు, మార్కెట్లో విక్రయించే పద్ధతులపై విద్యార్థులు ప్రత్యేక వ్యవసాయ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆదర్శ అగ్రి ఎక్స్ పో పేరిట రైతులకు అవసరమయ్యే ఆధునిక పనిముట్లు, వినూత్న పంటల సాగు, అధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో ఇంటిగ్రేషన్ ను వివరిస్తూ ప్రదర్శించారు. రైతుల జీవితాన్ని, పండించిన పంటల మహత్యాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముకని, అన్నం పెట్టే రైతన్నలను గౌరవించి ప్రోత్సహించేందుకే రైతులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృషిత, రైతులు కొట్టే శ్రీహరి, శేఖర్, జనార్ధన్,చీమల మల్లయ్య, వెంకట్రాజం, తోట బాపు, డోంగిరి రాజయ్య, గట్టయ్య, లక్ష్మణ్, , పల్నాటి రాజయ్య, మాచర్ల రాజయ్య, జక్కు వెంకటస్వామి, రమాదేవి, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎండి కెనాల్ నీటిని యాసంగి సాగుకు విడుదల చేయాలి

## - గిట్ల ముకుంద రెడ్డి

**హుజురాబాద్ డిసెంబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** ఎల్ఎండి కెనాల్ నీటిని యాసంగి సాగుకు వెంటనే విడుదల చేయాలి అని సిపిఎం నాయకులు గిట్ల ముకుంద రెడ్డి అన్నారు.
హుజురాబాద్ సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమై నారు మడులు ఎదిగినప్పటికీ రైతాంగం నాట్లు వేసుకోవాలంటే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వ యంత్రాంగం, కెనాల్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయి నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేద వారికి వెంటనే కేటాయించాలని, ఇది చేయకుండా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్నప్పటికీ, ఉత్సవాలు జరుపుకుంటుంది తప్ప, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగరంటీలను,



పూర్తిస్థాయిలో అమలు చేయడంపై దృష్టి పెట్టకపోవడం సరైంది కాదన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల సర్వే తో కాలం వెళ్లదీసే కార్యక్రమం చేపడుతుందని, దీనిలో సర్వే ఎంటర్ చేయడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు స్థానిక నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాడకుండా, ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా, నిరంతరం( బి ఆర్ ఎస్) పార్టీ, కేటీఆర్,కెసిఆర్ సమస్యలు ఉన్నట్టు, వారి కోసమే పని చేస్తున్నడూ అనే భావన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతుంది. కావున ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని హితు పలికారు. మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ ఎమ్మెల్యే గెలవలేదులే అనే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం దృష్టి సారించడం లేదని, ఆరోపించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజులలో మండల ప్రజా సమస్యలనే పోరాటాలు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం హుజరాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కదిరే రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, దొడ్డ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఘనంగా సన్మానించిన లయన్స్ క్లబ్ రామగుండం “మగువ “

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని సోమవారం రోజు పాలకుర్తి మండలం ఈసాతక్కపల్లి గ్రామం లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ప్రెసిడెంట్ లయన్ గాలి సునీత ఆధ్వర్యం లో ని పాలకుర్తి రైతులను సన్మానించారు. వారికి నుదుట తిలకం దిద్ది షాల్వాల్తో తో పూల తో గౌరవంగా సత్కరించడం, చిరు కానుకలను అందిచ్చడం జరిగింది. ఈ కర్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ సోమారపు లావణ్య విచ్చేసి వారిని ఉద్దేశిస్తూ మాటాడుతూ భారత దేశానిక రైతే రాజు అని, ఎండనక వాననక తాను నమ్ముకున్న భూమిలో పంట పండిస్తూ, దేశానికి ప్రజలకు ఆహార ధాన్యాలు పండిస్తూ దేశ పురోగతిలో తోత్పడుతూ వుంటారని రైతుల దగ్గర పండిన పంట, కూరగాయలు, పండ్లు బేరం ఆడకుండా వారికి లాభదాయకంగా ప్రతి ఒక్కరూ కొనాలని రైతులను వారి కష్టాన్ని గుర్తించాలని



,వారికి మనం అందరం రుణపడి ఉంటామని ఇలా వారిని సత్కరించుకోవడం చాలా అదృష్టం గా భావిస్తూన్నరాని తెలియచేయడం జరిగింది. ఈ కర్యక్రమం లో లయన్ ప్రెసిడెంట్ గాలి సునీత, లయన్ సత్గుణ, లయన్ స్వరూప, రైతు లు బాల్సాని మల్లేష్, గణేవర్పు సాయి, పన్నాల లక్ష్మణ్, రామస్వామి, బండి శ్రీన్వాస్, తీగల కొమరయ్య, కడా రి గట్టయ్య, పన్నాల సత్యా యా, పన్నాల్ కిష్టయ్య, బంపల్లి సత్తయా, సతీష్ ,రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర పోలీసుస్టేషన్ తనిఖీ

## చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్23(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీసుస్టేషన్ కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేసారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారు చేస్తున్న విధులు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు.
పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై నరేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అస్వస్థకు గురైన చిన్నారులను పరామర్శించిన పరామర్శించిన దుద్దిల్ల శీను బాబు శీను బాబు



**భూపాలపల్లి డిసెంబర్ 23 ( ది క్రైమ్ న్యూస్):** సోమవారం మహా ముత్తరం మండలం కేంద్రములో ని పోలంపల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో, పాఠశాల ఆవరణలో ఉన్న అడవి ఆముదం చెట్టు యొక్క కాయలు తిని అస్వస్థతకు గురై, భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 8 మంది విద్యార్థులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన దుద్దిల్ల శ్రీను బాబు,ఆసుపత్రి లో విద్యార్థుల తల్లి తండ్రులకు ధైర్యము కలిగించారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత

## - ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసి మైదం భారతి - వరప్రసాద్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** రామగిరి మండలం ఆదివారం పేట ఏస్సీ కాలనీ లోని కన్నూరి బాణయ్య డయాలసిస్ అనారోగ్యం తో బాధపడుతుండగ ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసి మైదం భారతి - వరప్రసాద్ వారిని, కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 3000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ అట్టేతిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, కుర్రే కొమురయ్య, రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, నాయకులు కన్నూరి కిరణ్, కన్నూరి వంశీ, బొడ్డు కృష్ణ, ఇల్లందుల కిరణ్, గోడిశేల రాజయ్య, కన్నూరి మైసయ్య, రత్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలో సోమవారం రాత్రి కేరళా గురుస్వామి సంజీవ్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉన్న దీక్షా పరులు మొదటగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లగా గ్రామస్తులు స్వామివారికి కాయ కర్పూరం అందజేశారు. మహిళలలు వెలిగించిన దీపపు కాంతులలో స్వామివారి ఊరేగింపు కన్నుల విందుగా నేలకొంది. వందలాదిమంది దీక్షాపరులు, గ్రామస్తులు అగ్నిగుండ ప్రవేశం చేయడంతో ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప నినాదాలతో మహపడిపూజా ప్రాంగణం మార్మోగింది.అనంతరం దీక్షపరులకు, గ్రామస్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృంద సభ్యులు, మాలధారణ స్వాములు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత భాగ్య విధాత.. జీవన సౌభాగ్య ప్రధాత.. మన రైతన్న

## - జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి విద్యార్థుల ర్యాలి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** రైతు దేశానికి వెన్నుముక లాంటివాడు రైతు లేనిదే మనిషి లేడు దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణీ టాలెంట్ స్కూల్‌లో భారత దేశ 5వ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123 వ జన్మదిన పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలం లోని లక్కారం, మచ్చుపేట, రామగిరి మండలం లోని బేగంపేట గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణవేణి విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, రైతులు దేశానికి వెన్నుముక లాంటి



వారు అని, వారు లేకపోతే మన పరిస్థితి ఎలా ఉంటుందో, వారు సాగు చేసే వివిధ రకాల పంటల గురించి చాలా బాగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లు అత్తే చంద్రమౌళి, మేడగొని. సతీష్, మాజీ ఎంపీటీసీ పంజాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లెవాలే ప్రాణాలను కాపాడండి

## - రైతు సంఘం జిల్లా కార్యదర్శి రా పెల్లి తిరుపతి
## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** మంథని వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రా పెల్లి తిరుపతి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు పంజాబ్ హర్యానా సరిహద్దులో గత 27 రోజులుగా రైతు సంఘం నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాలే అమర నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్తున్నారు ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా రైతులతో కలిసి నిరసన తెలియడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సంఘం నాయకుడు జగ్జీత్ సింగ్ చేస్తున్న అమర నిరాహార



దీక్షను కేంద్ర ప్రభుత్వం విరమింపజేసి అతని ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు అలాగే ఢిల్లీకి పాదయాత్ర వేస్తున్న రైతులపై అణిచివేత భాష వాయు ప్రయోగాలను నిలిపివేయాలని లక్సర్ జైలు నుండి రైతులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు రామన్న, రఘు, కుమార్ ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.


# సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారులు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 23:** మంథని జె కె ఏ షోటోకాన్ కరాటే ఇనిస్ట్రక్టర్ కోంౘ్ర నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే పోటీలలో అత్యధిక ప్రతిభను కనబరిచారు.పెద్దపల్లి లో జిల్లా స్థాయి సి.ఎం. కప్ కరాటే సెలెక్షన్స్ నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో పైడిపాటి బాబీ వర్మ, బొడ్డేళ్ల ఇంద్రాణి, తంబూరి రోహిత్, గోల్డ్ మెడల్స్, జూనియర్స్ విభాగంలో లో పొట్ల శ్రవణ్ కుమార్, రంగు శ్రీ చరణ్ గోల్డ్ మెడల్స్, క్యాడిట్ విభాగంలో తోట హాసిని, దొంతుల సాయి దివ్య తేజస్విని, బేరా ఆదిత్య తేజ, దుల్గచ్ దేవాన్ష్, గోల్డ్ మెడల్స్, గట్టు నాగచైతన్య, సోలాంకి నివాస్ సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. డిసెంబర్ 31 నుండి జనవరి 1,2 తేదీలా వరకు హైదరాబాద్ లో జరగపోయే రాష్ట్ర



స్థాయి కరాటే సెలక్షన్స్ కి సెలక్ట్ కావటం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను జె కే ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య , పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ , శంకర్ గౌడ్ , పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

# చెడు కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతోంది? దీని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?



గత కొన్ని సంవత్సరాలుగా అనేక వ్యాధుల పరిధి పెరిగిపోతోంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనే సమస్య ఎదురవుతున్నాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు వ్యాధులు ప్రాణాంతకం. ఇప్పుడు కొలెస్ట్రాల్ పెరిగే సమస్య చిన్నవయసులోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో గుండెపోటు కేసులు కూడా పెరుగుతున్నాయి. అంతకుముందు పెద్దవాళ్లు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందనే సమస్యతో తమ వద్దకు వచ్చేవారని, అయితే గత కొన్నేళ్లుగా 20 నుంచి 30 ఏళ్లలోపు వారిలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇంతలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సమస్యకు ప్రజలు ఎందుకు బలి అవుతున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డా.అజిత్ జైన్ మాట్లాడుతూ.. చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రజల అనారోగ్య జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. చాలా సందర్భాలలో, పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు కారణం అవుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎంత మోతాదులో ఉండాలి? కొలెస్ట్రాల్‌లో చాలా రకాలు ఉన్నాయని డాక్టర్ జైన్ వివరించారు. ఇందులో అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ మరియు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ 50 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎల్లప్పుడూ 100 కంటే తక్కువగా ఉండాలి. అంతకంటే ఎక్కువ ఉంటే వైద్యులను సంప్రదించాలి. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ఏమి జరుగుతుంది? చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అది గుండెలోని సిరల్లో పేరుకుపోతూనే ఉంటుందని, దాని వల్ల గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేకపోయి గుండెపోటు వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. అయితే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గించాలి. జంక్ ఫుడ్ మానుకోండి పరిమిత పరిమాణంలో మాత్రమే స్వీట్లు తినండి శారీరకంగా చురుకుగా ఉండండి తగినంత నిద్ర పొందండి ధూమపానం, మద్యపానం తగ్గించండి.

# తిన్న వెంటనే నిద్రపోవడం ఎంత ప్రమాదమో తెలుసా?



రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకునే అలవాటు ఉంటే ఈరోజు నుంచి దీన్ని ఆపేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు . అందుకే భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. ఈ అలవాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అందుకే తిన్న వెంటనే నిద్రపోకండి. ఇలా చేయడం వల్ల మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది జీర్ణ సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక జీర్ణ సమస్యలు వస్తాయి. తిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. అదే సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట: తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల గుండెల్లో మంట వస్తుంది. ఎసిడిటీ, గుండెల్లో మంట, గుండెల్లో మంట వంటి సమస్యలు కూడా వస్తాయి. మీరు ఇప్పటికే ఎసిడిటీతో బాధపడుతున్నట్లయితే మీరు తిన్న వెంటనే నిద్రపోకూడదు. జీవక్రియ సమస్యలు ఉండవచ్చు:తిన్నవెంటనే నిద్రపోవడం వల్ల జీవక్రియ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, ఇది ఊబకాయం, నిద్ర మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.

# చందమామలాంటి మచ్చలేని అందం మీసొంతం కావాలంటే ఉల్లి రసం ఇలా వాడండి..



జుట్టు ఆరోగ్యంగా పెరిగేందుకు చాలా మంది ఉల్లిపాయల రసాన్ని ఉపయోగిస్తారు. అయితే ఇది జుట్టుకే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. చర్మంపై ఏర్పడిన మచ్చలను తొలగించడంలో ఉల్లిపాయ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ముఖంపై ఎర్రటి మచ్చల సమస్యతో బాధపడుతున్నారు. ఇది ముఖం అందాన్ని తగ్గిస్తుంది. చర్మంపై ఈ మచ్చలను తొలగించడం అంత సులభం కాదు. కానీ ఉల్లిపాయ ఆ పనిని సులభతరం చేస్తుంది. అయితే దీనికి ముందు, అసలు ఇలా ఎందుకు జరుగుతుందో మీరు తెలుసుకోవాలి? ముఖంపై ఎర్రటి మచ్చలు ఏర్పడటానికి అసలు కారణం చర్మంలో మెలనిన్ స్థాయి పెరుగుదల. శరీరంలో మెలనిన్ స్థాయిలు పెరిగడం వల్ల ఇలా జరుగుతుంది. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ పిగ్మెంటేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. మచ్చలను తొలగించడానికి ముందుగా.. 1 నుంచి 2 చెంచాల ఉల్లిపాయ రసాన్ని తీసుకోవాలి. కాటన్ సహాయంతో ఉల్లిరసాన్ని చర్మంపై ఎర్రగా ఉన్న ప్రదేశంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. సుమారు 10 నిమిషాల పాటు మసాజ్ చేసిన తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మచ్చల సమస్య నుంచి బయటపడవచ్చు. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసంతోపాటు తేనెను కూడా ఉపయోగించవచ్చు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ముఖంపై మచ్చలను సులువుగా తగ్గిస్తుంది. 1 టీస్పూన్ ఉల్లిపాయ రసంలో కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకుంటే సరి.

# వ్యాపారం

## మీ హోమ్‌లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి ఐదు మార్గాలు



రెపో రేటును స్థిరంగా ఉంచడం ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంక్ రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. చాలా మంది గృహ రుణ గ్రహీతలు లలో కొంత ఉపశమనం పొందుతారని ఆశించారు. ఆర్బీఐ మీ తగ్గించకపోయినా, మీరు ఈ 5 చిట్కాల సహాయంతో మీ వాయిదాలను తగ్గించుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా 7వ సారి రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. బ్యాంకులు ఆర్‌బిఐ రెపో రేటు ఆధారంగా గృహ రుణాలు, కారు రుణాలు, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. హోమ్ లోన్ తగ్గించడానికి చిట్కాలు: మీకు మంచి సిబిల్ స్కోర్ ఉంటే, మీరు మీ బ్యాంక్ నుండి గృహ రుణంపై తక్కువ వడ్డీ రేటును పొందవచ్చు. మీ సిబిల్ స్కోర్ కాలక్రమేణా మెరుగుపడుతున్నప్పటికీ, హోమ్ లోన్‌పై వడ్డీని తగ్గించడానికి మీరు మీ బ్యాంక్‌తో చర్చలు జరపవచ్చు. మీ రుణంపై వడ్డీని తగ్గించడానికి తరచుగా బ్యాంక్ మేనేజర్‌కు తగినంత మార్జిన్ ఉంటుంది. గృహ రుణ ఈఎంఐలను తగ్గించడానికి ఒక మార్గం ఫ్లోటింగ్ వడ్డీ రేటుకు మారడం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెపో రేటును తగ్గించిన తర్వాత మీ కూడా తదనుగుణంగా తగ్గుతుంది. మీరు మీ నెలవారీ తగ్గించుకోవాలనుకుంటే, మీరు మీ లోన్ కాలపరిమితిని పొడిగించవచ్చు. ఇది మీ నెలవారీ హోమ్ లోన్ తగ్గిస్తుంది. హోమ్ లోన్ ఈఎంఐని తగ్గించడానికి మరొక మార్గం మీ లోన్‌ని మరొక బ్యాంకుకు పోర్ట్ చేయడం. ఇది మీ నెలవారీ ఈఎంఐని తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. రుణాన్ని పోర్ట్ చేయడంపై, కొత్త బ్యాంక్ తరచుగా తన కస్టమర్లకు తక్కువ వడ్డీ రేట్లను అందిస్తుంది. మీ హోమ్ లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి మీరు ప్రతి సంవత్సరం ఒకటి నుండి రెండు అదనపు ఈఎంఐలను చెల్లించవచ్చు. దీని వల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి మీ లోన్ కాలపరిమితి తగ్గుతుంది. రెండవది మీ ఈఎంఐ కూడా తగ్గుతుంది.

## రికార్డ్ బద్దలు కొడుతున్న బంగారం, వెండి ధరలు



చైనా నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా వెండి ప్రపంచంలోని అన్ని లోహాలకు రెక్కలొస్తున్నాయి.ఆదాయాన్ని ఆర్జించే శక్తి బంగారంలోనే కాదు వెండికి కూడా ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. శనివారం వెండిపై ఏకంగా రూ.1800 వరకు పెరిగి ప్రస్తుత ధర రూ.83,500లకు చేరుకుంది. ఏప్రిల్ నెలలో వెండి ధర దాదాపు 8 శాతం పెరిగింది అంటే దాదాపు రూ.6000 పెరిగింది. మరోవైపు, బంగారం గురించి మాట్లాడితే, ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు రూ.70 వేలకు చేరుకున్న తర్వాత కూడా, 4 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చైనాలో మెరుగైన తయారీ గణాంకాల కారణంగా, వెండికి డిమాండ్ పెరిగింది. అదే సమయంలో, ఇతర మూల లోహాలకు డిమాండ్ పెరగడంతో, ధరలు పెరిగాయి. వెండి ధరలు ఏ స్థాయికి చేరుకున్నాయో తెలుసుకుందాం. రికార్డు స్థాయిలో వెండి ధరలు: దేశంలోని ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి ధరలో భారీ పెరుగుదల కనిపించింది. ధరలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఎంసీఎక్స్ డేటా ప్రకారం.. రానున్న రోజుల్లో వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. ఎంత పెరిగింది గత వారం ఒక నెల గురించి మాట్లాడుకుంటే దాదాపు 8 శాతం వృద్ధి కనిపించింది. అంటే ఏప్రిల్ నెలలో వెండి ధర రూ.5,982 పెరిగింది. మరోవైపు, గత నెలలో వెండి ధర 9 శాతానికి పైగా పెరిగింది. అంటే ఒక నెలలో వెండి ధరలో రూ.6,892 పెరుగుదల కనిపించింది. గతేడాది చివరి ట్రేడింగ్ రోజున వెండి ధర రూ.75,500గా ఉంది. ఇందులో ఇప్పటి వరకు రూ.దాదాపు రూ.6000 వరకు పెరుగుదల కనిపించింది. అంటే ప్రస్తుత సంవత్సరంలో వెండి పెట్టుబడిదారులకు 7.32 శాతం ఆర్జించింది. రికార్డు స్థాయిలో బంగారం ధరలు ఇక బంగారం విషయానికొస్తే.. ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.70 వేలు దాటింది. శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి 10 గ్రాముల బంగారంపై 1300 వరకు ఎగబాకిందంటే ధర ఏ మేరకు పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. బంగారం ధర రూ.71,290కి చేరుకుంది. ఇక నిన్న మార్కెట్ ముగిసిన తర్వాత పది గ్రాముల బంగారం ధర రూ.70,636గా నమోదైంది. ఒక రోజు క్రితం బంగారం ధర పడిపోయి రూ.69,297 వద్ద ప్రారంభమైంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా బంగారం ధర పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో బంగారం ధర కూడా రూ.72 వేల స్థాయిని దాటే అవకాశం ఉంది. బంగారం ఎంత సంపాదించింది? ప్రస్తుత సంవత్సరంలో బంగారం వెండి కంటే ఎక్కువ సంపాదించింది. ఈ సమయంలో బంగారం ధరలో రూ.6673 పెరుగుదల కనిపించింది. అంటే ఇన్వెస్టర్లు బంగారంలో 10 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత నెల రోజులుగా మనం మాట్లాడుకుంటే, ఈ కాలంలో బంగారం ధర రూ.5,059 పెరిగింది. అంటే బంగారం పెట్టుబడిదారులకు 7.70 శాతం లాభాన్ని అందించింది. మరోవైపు, గత వారం లేదా ఏప్రిల్ నెలలో, బంగారం వెండి కంటే తక్కువ సంపాదించింది. ఏప్రిల్ నెలలో బంగారం ధర రూ.2,998 పెరిగింది. అంటే ఈ కాలంలో బంగారం పెట్టుబడిదారులకు 4.43 శాతం ఆదాయాన్ని ఇచ్చింది. చైనా తయారీ రంగం మెరుగుపడిందని హెచ్‌డిఎఫ్‌సి కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా అన్నారు. దీంతో మూల లోహాల ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. స్పాట్ సిల్వర్‌లో కనిపించిన పెరుగుదల సిల్వర్ ఫ్యూచర్లలో అంతగా లేదు. మరోవైపు, రాగి, ఇతర మూల లోహాలలో కూడా పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో వెండికి ఎంత డిమాండ్ పెరిగితే, ధరలు అంతగా పెరిగే అవకాశం ఉంది. చైనా తయారీ రంగం వృద్ధి కారణంగా వెండికి పారిశ్రామిక డిమాండ్‌లో పెరుగుదల కనిపిస్తోంది.

## హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను ఎప్పుడెప్పుడు రిజెక్ట్ చేస్తారో తెలుసా?

ఈ రోజుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరమే. కరోనా తర్వాత చాలా మంది ఆరోగ్య బీమాను తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే చికిత్సకు అయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకుంటే.. ఆరోగ్య బీమా అవసరం. ఇది ఆసుపత్రి ఖర్చుల వల్ల మీరు ఆర్థికంగా చితికిపోకుండా చేస్తుంది. కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురికి సాధారణ వైరల్ లేదా డెంగ్యూ సోకితే, ఆసుపత్రి బిల్లు 2-3 లక్షలు అవుతుంది. గుండె ఆపరేషన్, లేదా కిడ్నీ మార్పిడి అవసరమైతే ఖర్చు రూ.10 నుంచి 15 లక్షలకు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య బీమా లేకపోతే, అప్పుల్లో కూరుకుపోవడం ఖాయం. ఒక్కోసారి ఆరోగ్య బీమా ఉన్నా.. మీరు దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఎందుకంటే బీమా కంపెనీ క్లెయిమ్‌ను చెల్లించడానికి నిరాకరిస్తుంది. ఒక పాలసీదారుగా, మీరు దీనికి కారణాలను తెలుసుకోండి. కొన్ని కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను కంపెనీ తిరస్కరించవచ్చు.

# పన్ను చెల్లింపు విధానంలో కీలక మార్పులు..

## పాత, కొత్త పన్ను విధానాల మధ్య ప్రధాన తేడాలివే..!


కొత్త ఆర్థిక సంవత్సరం 2024-25, ఏప్రిల్ 1న ప్రారంభమైనందున పన్ను చెల్లింపుదారులు పాత, కొత్త ఆదాయపు పన్ను విధానాల్లో మధ్య తేడాల గురించి తెలియక పన్ను చెల్లింపుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు విధానాలపై వర్తించే ఆదాయపు పన్ను రేట్లు, స్లాబ్ గురించి తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొత్త ఆదాయపు పన్ను విధానం ఎఫ్‌వై 2023-24 నుండి డిఫాల్ట్ ఎంపికగా మారింది. పన్ను చెల్లింపుదారుల నుంచి వారి ప్రాధాన్య పన్ను విధానం గురించి చురుకైన నిర్ణయం అవసరం. ఈ నేపథ్యంలో కొత్త, పన్ను చెల్లింపు విధానానాల్లో ప్రధాన తేడాలను తెలుసుకుందాం. ప్రామాణిక తగ్గింపులు గతంలో పాత పన్ను విధానంలో మాత్రమే అందుబాటులో ఉన్న రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షన్ ఇప్పుడు కొత్త పన్ను విధానంలో కూడా విస్తరించారు. ఇది పన్ను చెల్లింపుదారులు తమ జీతం ఆదాయం నుండి రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షను క్లెయిమ్ చేసుకోవచ్చు. పన్ను రాయితీ పరిమితి కొత్త పన్ను విధానంలో రూ. 7 లక్షల వరకు ఆదాయంపై మొత్తం పన్ను రాయితీ ప్రవేశపెట్టారు. ఇది పాత పాలనలో మునుపటి రూ. 5 లక్షల థ్రెషోల్డ్ కంటే గణనీయంగా పెరిగింది. రూ. 7 లక్షల వరకు




ఆదాయం ఉన్న వ్యక్తులు కొత్త పాలనలో ఎలాంటి పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు ఉంటుంది. పాత పన్ను విధానంలో మినహాయింపులు పాత పన్ను విధానంలో మినహాయింపులు అనుమతిం చబడతాయి పాత పన్ను విధానంలో, పన్ను చెల్లింపుదారులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకోవడానికి అనేక రకాల తగ్గింపులు, మినహాయింపులు, భత్యాలను ఉపయోగిం చుకోవచ్చు. సాధారణ పన్ను పొదుపు మార్గాలలో పీపీఎఫ్, యూఎల్ఐపీలు, ఈఎల్ఎస్ఎస్, జీవిత బీమా ప్రీమియంలు, ఈపీఎఫ్ విరాళాలు, గృహ రుణ వడ్డీ, స్టాండర్డ్ డిడక్షన్, ట్యూషన్ ఫీజులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, మరిన్నింటిలో పెట్టుబడులు ఉంటాయి. కొత్త పన్ను విధానంలో మినహా యింపులు కొత్త పన్ను విధానం ఎన్‌పీఎస్‌కు విరాళాలు, అద్దె నివాసాల కోసం ప్రామాణిక తగ్గింపులు, రవాణా భత్యాలు వంటి సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. కొత్త పన్ను విధానం జీవిత బీమా ద్వారా వచ్చే ఆదాయం, విద్య కోసం స్కాలర్‌షిప్లు, పదవీ విరమణపై లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, వ్యవసాయ ఆదాయం, అద్దె ఆదాయం, జీతంపై ప్రామాణిక తగ్గింపులతో సహా సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. అయితే కొత్త పన్ను విధానంలో లీవ్ ట్రావెల్ అలవెన్స్, ఇంటి అద్దె భత్యం, స్టాండర్డ్ డిడక్షన్, సెక్షన్ 80సీ, 80డీతో సహా పాత పన్ను విధానంలో లభించే అనేక తగ్గింపులు, మినహాయింపులు కొత్త పాలనలో కవర్ అవవు. సర్‌చార్జ్ రేటు రూ.5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న అధిక నికర విలువ కలిగిన వ్యక్తులకు సర్‌చార్జ్ రేటు 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గుతుంది. సర్‌చార్జ్ ఈ తగ్గింపు వారి ప్రభావవంతమైన పన్ను రేటును తగ్గిస్తుంది. ఈ ఆదాయ బ్రాకెట్లోని వ్యక్తులకు ఉపశమనం అందిస్తుంది. ఉత్తమమైన విధానం ఏంటి? పాత, కొత్త పన్ను విధానాల మధ్య ఎంపిక వ్యక్తిగత ప్రాధాన్యతలు, ఆర్థిక లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. కొత్త పాలనను ఎంచుకునే పన్ను చెల్లింపుదారులు పెట్టుబడులలో ఎక్కువ సౌలభ్యాన్ని పొందవచ్చు. ముఖ్యంగా లాక్-ఇన్ పీరియడ్లతో కూడిన సాధనాలను నివారించేందుకు ఇష్టపడతారు. అయితే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకరి ఆర్థిక పరిస్థితులు, లక్ష్యాలతో ఏ పాలన మెరుగ్గా సరిపోతుందో తెలుసుకోవడానికి ఆదాయపు పన్ను కాలిక్యులేటర్‌ను ఉపయోగించడం ఉత్తమం.

## సిబిల్ స్కోర్ విషయంలో అవన్నీ అపోహలే..! సిబిల్ స్కోర్ పెంచే సూపర్ టిప్స్ ఇవే..!

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో లోన్లు తీసుకోవడం అనేది సర్వసాధారణ మైపోయింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు లోన్లు అందించడానికి సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటాయి. దీంతో ప్రతి వ్యక్తి మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచడం అనేది మొదటి బాధ్యతగా మారింది. రుణాలు తీసుకునే చరిత్రను నిర్మించడంతో మీ క్రెడిట్‌ను చక్కగా నిర్వహించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది సాధారణంగా 300 నుంచి 900 వరకు ఉండే మూడు అంకెల సంఖ్య, ఇది ఒక వ్యక్తికు సంబంధించిన క్రెడిట్ యోగ్యతను ప్రతిబింబిస్తుంది. ఇది మీకు రుణం ఇచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి రుణదాతలు ఉపయోగించే స్కోర్‌గా ఉంటుంది. అధిక స్కోర్ మెరుగైన క్రెడిట్ చరిత్రను సూచిస్తుంది. అలాగే మీ రుణ ఆమోదం, అనుకూలమైన వడ్డీ రేట్ల అవకాశాలను పెంచుతుంది. క్రెడిట్ స్కోర్‌పై అపోహలు మీ క్రెడిట్ స్కోర్‌ని నిర్ణయించడంలో చెల్లింపు చరిత్ర అత్యంత కీలకమైన అంశాలలో ఒకటి. మీరు క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు మరియు యుటిలిటీ బిల్లులతో సహా మీ బిల్లులను సకాలంలో చెల్లించారని నిర్ధారించుకోవాలి. మీ క్రెడిట్ పరిమితులకు సంబంధించి అధిక క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లను నిర్వహించడం మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.మీ స్కోర్‌ను తగ్గించే ఎర్రర్‌లు లేదా తప్పుల కోసం మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. క్రెడిట్ బ్యూరోతో మీరు కనుగొన్న ఏవైనా వ్యత్యాసాలను గమనించాలి. క్రెడిట్ కార్డ్‌లు, రుణాలు, తనఖాలు వంటి వివిధ రకాల క్రెడిట్‌ల మిశ్రమాన్ని కలిగి ఉండటం మీ క్రెడిట్ స్కోర్‌ను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. అయితే మీ క్రెడిట్ మిశ్రమాన్ని వైవిధ్యపరచడానికి మీకు అవసరం లేని ఖాతాలను తెరవవద్దు. పాత క్రెడిట్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ చరిత్రను తగ్గించవచ్చు, ఇది మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు. సుదీర్ఘ క్రెడిట్ చరిత్రను నిర్వహించడానికి మీరు వాటిని తరచుగా ఉపయోగించకపోయినా పాత ఖాతాలను తెరిచి ఉంచండి. కొత్త క్రెడిట్ కోసం తరచుగా దరఖాస్తు చేయడం వల్ల మీరు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని లేదా అధిక మొత్తంలో ఉన్నారని రుణదాతలకు సూచించవచ్చు. మీకు అవసరమైనప్పుడు మాత్రమే క్రెడిట్ కోసం దరఖాస్తు చేసుకోండి. చెల్లించాల్సిన పూర్తి మొత్తం కంటే తక్కువ రుణాలను సెటిల్ చేయడం ఇప్పటికీ మీ క్రెడిట్ నివేదికలో చూపుతుంది. తద్వారా మీ క్రెడిట్ స్కోర్‌పై




ప్రతికూల ప్రభావం చూపవచ్చు. సాధ్యమైనప్పుడల్లా అప్పులు పూర్తిగా చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకోండి. క్రెడిట్ స్కోర్ మెరుగుదలకు చిట్కాలు క్రెడిట్ కార్డ్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌కు హాని కలిగించవచ్చు. మీ అందుబాటులో ఉన్న క్రెడిట్‌ని తగ్గించడంతో పాటు క్రెడిట్ చరిత్రను తగ్గిస్తుంది. ఈ రెండూ మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. మీరు మీ క్రెడిట్ నివేదిక లేదా స్కోర్‌ని తనిఖీ చేసినప్పుడు అది సెన్సిటివ్ విచారణగా పరిగణిస్తారు. అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపదు. అయితే రుణదాతల నుండి కఠినమైన విచారణలు మీ స్కోర్‌ను కొద్దిగా తగ్గించగలవు. మీ క్రెడిట్ కార్డ్‌పై బ్యాలెన్స్‌ని కలిగి ఉండటం వల్ల మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడదు. ఇది అధిక వడ్డీ ఛార్జీలకు దారి తీస్తుంది. మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మీ ఆదాయం నేరుగా మీ క్రెడిట్ స్కోర్ లెక్కింపులో చేర్చరు. అయితే కొన్ని రకాల రుణాల కోసం మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేసేటప్పుడు రుణదాతలు మీ ఆదాయాన్ని పరిగణించవచ్చు.

## ఇకపై అమెజాన్‌లో తక్కువ ధరకే వస్తువులు..

## అందుబాటులోకి కొత్త సేవలు..




ఈ-కామర్స్ రంగంలో తనదైన ముద్ర వేసింది ప్రముఖ సంస్థ అమెజాన్. ఎక్కడో అమెరికాలో మొదలైన ఈ సంస్థ నేడు ప్రపంచమంతా విస్తరించింది అంటేనే అమెజాన్ క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే వినియోగదారులకు ఎప్పటికప్పుడు మంచి మంచి ఆఫర్లను ప్రకటిస్తూ యూజర్లను ఆకట్టుకునే అమెజాన్ తాజాగా మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టింది. తక్కువ ధరలో వస్తువుల కోసం కొత్త సేవలను ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో తక్కువ ధరకు వస్తువులు లభించే మీషో, షాప్సీ గుర్తొస్తాయి. అయితే ప్రస్తుతం అమెజాన్ కూడా ఇలాంటి సేవలనే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే బజార్ పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఇప్పటికే ఈ యాప్ సైతం అందుబాటులోకి వచ్చింది. రూ. 600లోపు విలువ కలిగిన దుస్తులు, వాచ్‌లు, ఫుట్‌వేర్‌ను అందించడమే లక్ష్యంగా కొత్త వ్యాపార విభాగాన్ని ప్రారంభించినట్లు అమెజాన్ తెలిపింది. ఇందులో తక్కువ ధరకే అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. చీరలు, కుర్తాలు, షర్టులు, టీషర్టులు, చిన్నపిల్లల దుస్తులు, బెడ్‌షీట్లు, డోర్ కర్టెన్స్, హ్యాండ్ బ్యాగులు వంటి అనేక రకాల వస్తువులను ఇందులో అందుబాటులో ఉంచుతారు. దేశం నలుమూలలా ఉన్న మానుఫాక్చరింగ్ హబ్స్ నుంచి సెల్లర్లు తమ ఉత్పత్తులను ఈ బజార్ వేదికగా విక్రయిస్తారు. అందుకే ఇందులో ధర తక్కువగా ఉండనుంది. అలాగే సెల్లర్ల నుంచి ఎలాంటి ఫీజూ వసూలు చేయడం లేదు. అయితే ఈ వస్తువుల డెలివరీకి మాత్రం 4 నుంచి 5 రజులు పడుతాయిని కంపెనీ తెలిపింది. సాధారణంగా అమెజాన్‌లో అయితే ఆర్డర్ చేసిన రెండు రోజుల్లోనే వస్తువులు డెలివరీ అవుతాయనే విషయం తెలిసిందే. షాప్సీ, మీషో వంటి ఈ కామర్స్ సంస్థలకు పోటీనిచ్చేందుకు అమెజాన్ ఈ సేవలను ప్రారంభించింది. మరి అమెజాన్ బజార్ ఏ మేర సక్సెస్ అవుతుందో చూడాలి.

## పేటీఎం ద్వారా ఫాస్టాగ్ రీచార్జ్ సాధ్యమేనా..?

## ఈ టిప్స్ పాటిస్తే చాలంటున్న నిపుణులు

ఫాస్ట్‌ట్యాగ్ అంటే టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా టోల్ ట్యాక్స్ చెల్లించేందుకు వీలు కల్పిస్తుంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా టోల్ చెల్లింపును తీసుకుంటుంది. నాలుగు చక్రాల వాహనాలు టోల్ బూత్‌ను దాటినప్పుడు వాటి విండ్‌స్క్రీన్‌పై ఉంచిన ఫాస్ట్‌ట్యాగ్ స్టిక్కర్ ద్వారా ఆటోమేటిక్‌గా టోల్‌ను తగ్గించవచ్చు. ఫాస్ట్‌ట్యాగ్ లేని వ్యక్తులు ఫిబ్రవరి 16, 2021 నుంచి జాతీయ రహదారులపై ఉన్న ప్లాజాల ద్వారా డబుల్ ట్యాక్స్ చెల్లించడం ద్వారా జరిమానా విధిస్తారు. హైవేల్లోని అన్ని టోల్ ప్లాజాల వెలుపల ఉన్న కియోస్కల వద్ద ఎవరైనా తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఎక్కువ మంది వ్యక్తులు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా లేదా పేటీఎం వంటి సేవల్లో ఈ-వాలెట్ల ద్వారా రీఛార్జ్ చేస్తున్నారు. పేటీఎంలో రీచార్జ్ ఇలా మీ పేటీఎం ఖాతాకు లాగిన్ అవ్వాలి. 'రీఛార్జ్ బిల్ చెల్లింపులు' ఎంపికను ఎంచుకోవాలి. 'ట్రాన్సిట్' విభాగానికి క్రిందికి స్క్రోల్ చేయాలి. 'ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్' ఎంపికను ఎంచుకోవాలి. ఎంపికల జాబితా నుండి ఫాస్టాగ్ జారీచేసే బ్యాంకును ఎంచుకోవాలి. మీ వాహనం నంబర్‌ని అందించి, 'ప్రొసీడ్'పై క్లిక్ చేయాలి. రీఛార్జ్ మొత్తాన్ని నమోదు చేసి, 'ప్రొసీడ్' క్లిక్ చేయాలి. అనంతరం చెల్లింపు ఎంపికను ఎంచుకుంటే అది పేటీఎం వాలెట్ బ్యాలెన్స్, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్/క్రెడిట్ ద్వారా కావచ్చు. చెల్లింపు పూర్తయ్యాక మీరు చేసిన చెల్లింపు గురించి నోటిఫికేషన్ పొందుతారు. మార్చి 26న పేటీఎం తన యాప్ ద్వారా నేరుగా ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్‌ను పేటీఎం వాలెట్‌కి లింక్ చేసినప్పుడు వినియోగదారు ప్రత్యేకంగా ఫాస్టాగ్‌కను రీఛార్జ్ చేయడానికి కాకుండా వారి పేటీఎం వాలెట్‌లో బ్యాలెన్స్‌ను నిర్వహించాలి. ఇది అంతర్రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. అలగే వారి ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్‌ను ట్రాక్ చేయడంలో ఒక అవాంతరం నుండి తప్పించుకుంటుంది. పేటీఎంలో ఫాస్టాగ్ కొనుగోలు ఇలా ఫాస్టాగ్ ఖాతా తెరిచి బై హెచ్‌డీఎఫ్‌సీ ఫాస్టాగ్ అని సెర్చ్ చేసి ఎంచుకోవాలి కస్టమర్, వాహన వివరాలను పూరించాలి. చెల్లింపు చేసి, మీ ఇంటి చిరునామాకు హెచ్‌డీఎఫ్‌సీకు ఫాస్ట్‌ట్యాగ్‌ని డెలివరీ అవుతుంది. ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు మార్చి 15లోపు కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌ని మరొక బ్యాంక్ నుంచి పొందాలని సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్‌హెచ్‌ఏఐ ఒక వాహనం, ఒక ఫాస్ట్‌ట్యాగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. బహుళ వాహనాలకు ఒకే ఫాస్ట్‌ట్యాగ్‌ని ఉపయోగించలేరు లేదా ఒక వాహనానికి బహుళ ఫాస్ట్‌ట్యాగ్‌లను లింక్ చేయలేరు. అందువల్ల కేవైసీ ద్వారా ఫాస్ట్‌ట్యాగ్‌ని ధ్రువీకరించాల్సి ఉంటుంది.



# వారానికో బాతు గుడ్డు తినండి..!

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.



## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా–కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ–క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..





ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

# వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్–ఇ, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా –3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు



హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

cinema NEWS

# చిరంజీవి ఫ్యాన్స్ తిట్టుకున్నా సరే..

మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణల మధ్య సినిమాల పరంగా దశాబ్దాల నుంచి పోటీ నడుస్తోంది. వీరి అభిమానుల మధ్య ఉండే గొడవల గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఒక దర్శకుడు వీరిలో ఒక హీరోతో సినిమా చేసి హిట్ కొడితే.. అదే దర్శకుడు తమ హీరోతో సినిమా తీస్తే ఇంకా పెద్ద హిట్ ఇవ్వాలని ఆశిస్తారు. బాబీ కొల్లికి కూడా ఇప్పుడు అదే సవాలు ఎదురవుతోంది. అతను మెగాస్టార్‌తో తీసిన 'వాల్తేరు వీరయ్య' ఎంత పెద్ద హిట్టయిందో తెలిసిందే. సెకండ్ ఇన్నింగ్స్‌లో చిరుకు ఇదే అతి పెద్ద విజయం. ఇప్పుడు బాబీ.. బాలయ్యతో చేసిన 'డాకు మహారాజ్' విడుదలకు సిద్ధమైంది. 'వాల్తేరు వీరయ్య' గత సంక్రాంతికి రిలీజై సూపర్ హిట్ అయితే.. 'డాకు మహారాజ్' కూడా అదే పండుగ సీజన్లో విడుదల కానుంది. కాబట్టి చిరు సినిమా కంటే వసూళ్లు ఇంకా ఎక్కువ రావాలని బాలయ్య ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఐతే నిర్మాత నాగవంశీ సినిమా మీద చాలా ధీమా వ్యక్తం చేస్తూ బాబీ చిరంజీవి గారితో చేసిన సినిమా కంటే 'డాకు మహారాజ్' బెటర్ మూవీ అని స్టేట్మెంట్ ఇచ్చి ఆశ్చర్యపరిచాడు. తాజాగా 'డాకు మహారాజ్' టీం మీడియాను కలిసింది. ఈ సందర్భంగా 'వాల్తేరు వీరయ్య' కంటే ఇది బాగుంటుందా అని ఓ విలేకరి బాబీని అడిగారు. దీనికి బాబీ జవాబు చెప్పడానికి ముందే నాగవంశీ అందుకున్నాడు. "బాబీ చిరంజీవి గారికి పెద్ద ఫ్యాన్. నేను బాలయ్య గారి అభిమానిని. చిరంజీవి ఫ్యాన్స్ నన్ను తిట్టుకున్నా సరే ఓ విషయం చెబుతా. ఆ సినిమా కంటే ఈ సినిమాను చాలా బాగా తీశాడు బాబీ. ఈ సినిమా కథ, విజువల్స్, టేకింగ్ అన్నీ చూసి చెబుతున్నా. కాబట్టి దాని కంటే 'డాకు మహారాజ్' ఇంకా బాగుంటుంది. రేపొద్దున థియేటర్లో సినిమా చూసిన తర్వాత అందరూ ఇదే మాట చెబుతారు" అని నాగవంశీ అన్నాడు. మరి వంశీ చెప్పినంత గొప్పగా 'డాకు మహారాజ్' ఉంటుందేమో చూడాలి.



# మోహన్ లాల్ సినిమా.. సౌండ్ లేదేంటి?



మలయాళ లెజెండరీ ఆర్టిస్ట్ మోహన్ లాల్ ఎంత గొప్ప నటుడో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. నాలుగు దశాబ్దాల కెరీర్లో ఎన్నో అద్భుతమైన చిత్రాలు.. అసాధారణ పాత్రలతో ఆయన అలరించారు. అవార్డులు, రివార్డులు ఎన్నో సాధించారు. మలయాళంలో ఆయనే బిగ్గెస్ట్ హీరో. ఎన్నో రికార్డులు ఆయన పేరు మీద ఉన్నాయి. ఇంత ఘన చరిత్ర ఉన్న మోహన్ లాల్.. ఇప్పుడు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'బరోజ్' క్రిస్మస్ కానుకగా విడుదలవుతోంది.

ఐతే ఈ చిత్రాన్ని మొదలుపెట్టినపుడు పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని అనుకున్నారు. లాల్ లాంటి గొప్ప నటుడు దర్శకత్వం చేయడం సర్వత్రా ఆసక్తి రేకెత్తించింది కూడా. చారిత్రక నేపథ్యం ఉన్న సినిమా.. భారీ బడ్జెట్ పెట్టారు.. విజువల్ వండర్ లాగా తీర్చిదిద్దారు. పైగా ఈ సినిమా త్రీడీలో తెరకెక్కింది. ఇందులో చాలామంది విదేశీ ఆర్టిస్టులు కూడా నటించారు. ఇన్ని ప్రత్యేకతలున్న సినిమా రిలీజవుతుంటే.. పెద్దగా సౌండ్ లేదు. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ 'బరోజ్'ను విడుదల చేస్తున్నారు.

తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేస్తోంది. కానీ సినిమా మొదలైనపుడు ఉన్న బజ్.. రిలీజవుతున్నపుడు లేదు. రిలీజ్ ముంగిట దీన్ని సరిగా ప్రమోట్ చేయడంలో చిత్ర బృందం విఫలమైంది. తెలుగు ప్రేక్షకులకు ఇలాంటి పెద్ద సినిమా ఒకటి రిలీజవుతున్న సంగతే తెలియట్లేదు. ఇలాంటి విజువల్ గ్రాండియర్ ఉన్న సినిమాల పట్ల తెలుగు ప్రేక్షకులకు బాగానే ఆసక్తి ఉంటుంది. సరిగా ప్రమోట్ చేస్తే దీనికి మంచి ఓపెనింగ్స్ వచ్చేవి.

గత వీకెండ్లో వచ్చిన సినిమాలేవీ పెద్దగా ఆకట్టుకోకపోవడం కూడా దీనికి ప్లస్సే. మరి రిలీజ్ రోజు స్పందన ఎలా ఉంటుందో చూడాలి. దీంతో పాటుగా ఈ వారం శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్, మ్యాక్స్ చిత్రాలు కూడా రిలీజవుతున్నాయి. 'బరోజ్' చిత్రాన్ని మోహన్ లాల్ 'గార్డియన్ ఆఫ్ ద గామాస్ ట్రెజర్' అనే నవల ఆధారంగా తెరకెక్కించాడు. వాస్కోడిగామాలో దాగి ఉన్న రహస్య నిధికి బరోజ్ రక్షకుడు. అతను ఆ సంపదను దుండగుల నుంచి కాపాడి నిజమైన వారసుడికి ఎలా అందించాడన్నది కథ.

## మంచి ఛాన్స్ మిస్సయిన రాబిన్ హుడ్!



క్రిస్మస్ కి రావాలని ముందు డిసెంబర్ 20 ఆ తర్వాత 25 డేట్ లాక్ చేసుకుని ఆ మేరకు అధికారిక ప్రకటన కూడా ఇచ్చుకున్న రాబిన్ హుడ్ తర్వాత వాయిదా నిర్ణయం తీసుకుని మళ్ళీ ఎప్పుడు విడుదల చేయాలో ఇంకా తేల్చుకోలేని అయోమయంలో ఉంది. ఒకవైపు పుష్ప 2 ది రూల్ వసూళ్ల హడావిడి, ఇంకోవైపు తమ హీరో అల్లు అర్జున్ ఇరుకున్న కేసు తాలూకు పంచాయితీ వల్ల మైత్రి మేకర్స్ ఇప్పుడు ఏ ప్రమోషన్ మీద దృష్టి పెట్టే పరిస్థితిలో లేరు. ఒకరకంగా చెప్పాలంటే రాబిన్ హుడ్ తప్పుకోవడం మంచిదే. కానీ నితిన్ మాత్రం ఈ డెసిషన్ పట్ల ముందు నుంచి సానుకూలంగా లేడనేది ఫిలిం నగర్ టాక్.

ఏది ఏమైనా రాబిన్ హుడ్ మంచి ఛాన్స్ మిస్సయ్యాడు. ఎందుకంటే మొన్న వచ్చిన నాలుగు కొత్త రిలీజుల్లో దేనికీ బ్లాక్ బస్టర్ టాక్ రాలేదు. బచ్చల మల్లి కనీస ఓపెనింగ్స్ తెచ్చుకోవడంలో విఫలం కాగా విడుదల పార్ట్ 2ని మన ఆడియన్స్ లైట్ తీసుకున్న వైనం వసూళ్లలో కనిపించింది. ఉపేంద్ర యుఐకి మంచి హడావిడితో పాటు కలెక్షన్లు వస్తున్నాయి కానీ తెలుగులో ఇదేదో లాంగ్ రన్ సాధించబోయే సూపర్ హిట్ మాత్రం కాబోదు. ఒకవేళ వీక్ డేస్ కూడా స్ట్రాంగ్ గా నిలబడితే గొప్పని ఒప్పుకోవచ్చు. మహేష్ బాబు డబ్బింగ్ పుణ్యమాని ముఫాసాకు తెలుగు రాష్ట్రాల్లో ఆశించిన దానికన్నా భారీ వసూళ్లు వచ్చాయి.

ఈ మొత్తం పిక్చర్ లో బాక్సాఫీస్ వ్యాక్యూమ్ స్పష్టంగా కనిపిస్తోంది. ఏదైనా సినిమాకు వెళ్లాలంటే మూడో వారంలో కూడా జనం పుష్ప 2నే ఛాయస్ గా పెట్టుకుని హౌస్ ఫుల్స్ చేశారంటేనే నితిన్ ఏం మిస్ చేసుకున్నాడో అర్థమవుతుంది. ఒకవేళ రాబిన్ హుడ్ కనక ఇప్పుడొచ్చి పాజిటివ్ టాక్ కనక తెచ్చుకుని ఉంటే మంచి నెంబర్లు కనిపించేవి. అయితే షూటింగ్ కాకపోవడం వల్లనో పోస్ట్ ప్రొడక్షన్ లాంటి ఇతర కారణాల వల్లనో ఏదైతేనేం తప్పుకోవడం వల్ల నష్టమైతే జరిగింది. సంక్రాంతికి వచ్చినా రిపబ్లిక్ డేకి వెళ్లినా లేదా ప్రచారం జరుగుతున్నట్టు ఏప్రిల్ 10 ఎంచుకున్నా రాబిన్ హుడ్ కి చాలా పెద్ద పోటీ స్వాగతం చెప్పబోతోంది.

# RRR డాక్యుమెంటరీ వర్కౌట్ అయ్యిందా!




మొన్న శుక్రవారం కొత్త సినిమాల హడావిడి పెద్దగా కిక్ ఇవ్వలేదు కానీ నాలుగు రిలీజులు ఒకేసారి పలకరించడం బాక్సాఫీస్ వద్ద కాస్త సందడి వాతావరణాన్ని తీసుకొచ్చింది. అయితే యునానిమస్ టాక్ దేనికీ రాకపోవడం విచారమే అయినా వీటితో పాటు ఆర్ఆర్ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ పేరుతో డాక్యుమెంటరీని థియేటర్లకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే పరిమిత స్క్రీన్లలో విడుదల చేయడం వల్ల ఎక్కువ శాతం ప్రేక్షకులకు రీచ్ అయ్యే అవకాశం లేకుండా పోయింది. అయినా ఓటిటిలో పెట్టాల్సిన కంటెంట్ ని రెండు వందల రూపాయలు ఖర్చు పెట్టి చూస్తారా అనే కామెంట్స్ రాకపోలేదు. ప్రమోషన్ పెద్దగా చేయలేదు. వీటి సంగతి ఎలా ఉన్నా 1 గంట 40 నిమిషాల ఆర్ఆర్ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, రాజమౌళి ఫ్యాన్స్ కి పైసా వసూల్ అనిపించేలా ఉంది. ఎందుకంటే చరణ్ ఇంట్రోలో వేలాది మందిని పోగేసి తీసిన పోలీస్ స్టేషన్ ఫైట్, పులితో తలపడే తారక్ ఎపిసోడ్, ఇంటర్వెల్ బాంగ్ లో జంతువులను ట్రక్కు నుంచి దూసుకొచ్చే ఘట్టం, నాటు నాటు పాట వెనుక కష్టాలు, క్లైమాక్స్ ని గ్రీన్ మ్యాట్ లో షూట్ చేసిన విధానం, పనిచేసిన వాళ్ళ ఇంటర్వ్యూలు ఇలా బోలెడు విశేషాలను ఇందులో పొందుపరిచారు. ఇప్పటిదాకా చూడని అరుదైన ఫుటేజ్, విజువల్స్, ఆన్ సెట్స్ వీడియోలు దీంట్లో రివీల్ చేశారు. సంతృప్తి పరిచింది కానీ ఇలాంటివి థియేటర్ కు వెళ్లి మరీ చూసేంత ఆసక్తి అందరికీ ఉండదనే ఉద్దేశంతో లిమిటెడ్ స్క్రీన్స్ కాన్సెప్ట్ పెట్టుకున్నారు. అందుకే దీనికొచ్చే వసూళ్ల గురించి ఎక్కడా ప్రస్తావన ఉండబోదు.

ఈ డాక్యుమెంటరీని త్వరగా ఓటిటిలోకి వదిలితే బ్లాక్ బస్టర్ అవ్వొచ్చు. ఎందుకంటే చరణ్, తారక్ ఫ్యాన్స్ ఎప్పటి నుంచో అన్ సీన్ (ఇప్పటిదాకా చూడని) కంటెంట్ ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారు. అది ఒక పరిధి వరకు నెరవేరిందనే చెప్పాలి. అయినా మహేష్ బాబు 29 ఎప్పుడు మొదలుపెడతారాని ఎదురు చూస్తుంటే ఇంకా ఆర్ఆర్ఆర్ హ్యాంగోవర్ ఏమిటి స్వామి అనేది సూపర్ స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న.

# నాగచైతన్య కస్టడీ గురించి కొత్త ట్విస్టు!

అక్కినేని అభిమానులు ఇది గుర్తుకురాకపోతే మంచిదనేంత పెద్ద డిజాస్టర్ కస్టడీ. అజిత్ గ్యాంబ్లర్ లాంటి బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన దర్శకుడు వెంకట్ ప్రభు మూవీ కావడంతో రిలీజైన టైంలో ఫ్యాన్స్ పెద్ద అంచనాలు పెట్టుకున్నారు. కృతి శెట్టి, అరవింద్ స్వామి, శరత్ కుమార్, ప్రియమణి, యువన్ – ఇళయరాజా జంట సంగీతం ఇలా బోలెడు ఆకర్షణలు తోడయ్యాయి. తీరా చూస్తే ప్రేక్షకులను కనీస స్థాయిలో మెప్పించలేక తుస్సుమంది. కట్ చేస్తే తాజాగా ఓ తమిళ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దర్శకుడు వెంకట్ ప్రభు చేసిన కామెంట్స్ షాక్ ఇచ్చేలా ఉన్నాయి. ఆయన ముందు అనుకున్న స్టోరీ ఇది కానే కాదట.అసలు వెంకట్ ప్రభు రాసుకున్న పాయింట్ ఏంటంటే వెనుకబడిన కులానికి చెందిన ఒక పోలీస్ కానిస్టేబుల్ ఒక పెద్ద క్రిమినల్ ని పట్టుకుంటాడు. తీరా చూస్తే అతనిది సేమ్ క్యాస్ట్. దీంతో వదిలేయాలనే ఒత్తిడి స్వంతం సంఘం నుంచే వస్తుంది. మరి అతను డ్యూటీకి కట్టుబడి నేరస్థుడిని కోర్టు ముందుకు ఎలా తీసుకొచ్చాడు, మధ్యలో ఎదురుకున్న అవమానాలు, అవరోధాలు ఏంటనే బ్యాక్ డ్రాప్ లో కస్టడీ సాగుతుంది. కానీ తెలుగు జనాలు ఈ కాన్సెప్ట్ ని అంగీకరించని భావించి దాన్ని మార్చేసి ముఖ్యమంత్రి, మాఫియా, హత్యలు, కిరాయి హంతకుడు అంటూ ఏవేవో కలిపేసి చివరికి ఖంగాళీ చేశారన్న మాట. ఆయన ఏ ఉద్దేశంతో మార్చినా నష్టపోయింది మాత్రం నాగ చైతన్యనే. అయినా వెట్రిమారన్ విడుదల, పెరియరుమ్ పెరుమాళ్, వడ చెన్నై, కర్ణన్ లాంటి కోలీవుడ్ కల్ట్ క్లాసిక్స్ అన్నీ తమిళ జనాల అభిరుచులకు అనుగుణంగా కులం నేపథ్యంలో తీసినవి. ఇవేవి మన దగ్గర వర్కౌట్ కాలేదు. కాబట్టి కస్టడీకి పైన చెప్పినట్టు నిర్ణయం మార్చుకోవడం మంచిదే కానీ మరి ఈ కొత్తది ఏమైనా బ్రహ్మాండంగా వచ్చిందా అంటే అదీ లేదు. దీని తర్వాత వెంకట్ ప్రభుకి విజయ్ తో ది గ్రేటెస్ట్ అఫ్ ఆల్ టైం ఆఫర్ వచ్చింది. కమర్షియల్ గా డబ్బులు వచ్చాయి కానీ మెప్పించడంలో మాత్రం ఈ విలక్షణ దర్శకుడు ఫెయిలయ్యారు.



# సలార్-1పై నిరాశ.. సలార్-2పై భరోసా



బాహుబలి-2 తర్వాత వరుసగా మూడు డిజాస్టర్లు ఎదుర్కొన్న ప్రభాస్‌కు సలార్ మూవీ గొప్ప ఉపశమనాన్నే అందించింది. వరల్డ్ వైడ్ ఆ చిత్రం రూ.700 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అయితే ఈ వసూళ్లు దర్శకుడు ప్రశాంత్ నీల్‌కు సంతృప్తినివ్వలేదట. ఈ సినిమా సాధించిన ఫలితం మీద తాను అసంతృప్తిగానే ఉన్నట్లు ఒక ఇంటర్వ్యూలో ప్రశాంత్ వ్యాఖ్యానించడం విశేషం. దర్శకుడిగా ప్రశాంత్ తొలి చిత్రం ఉగ్రం కథనే కొంచెం పెద్ద స్కేల్లో సలార్‌గా తీశాడు ప్రశాంత్. ఉగ్రం సినిమాకు ఆశించిన కమర్షియల్ విజయం దక్కలేదన్న ఉద్దేశంతో దాన్ని మరింత మందికి రీచ్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభాస్ హీరోగా పెద్ద కాన్వాస్‌లో ఈ సినిమా తీశాడు. ఈ నేపథ్యంలో సలార్ ఫలితంతో సంతృప్తి చెందారా.. ఈ కథ అందరికీ రీచ్ అయిందని భావిస్తున్నారా అని అడిగితే ఒకింత నిరాశను వ్యక్తం చేశాడు ప్రశాంత్. తాను సలార్ సినిమా కోసం పడ్డ కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని చూస్తే ఈ సినిమా రిజల్ట్ విషయంలో కొంత నిరాశ చెందానని ప్రశాంత్ తెలిపాడు. ఈ సినిమా ఇంకా బాగా ఆడాల్సిందన్నాడు. ఐతే కేజీఎఫ్-2 సినిమా నుంచి బయటికి వచ్చి సలార్ సినిమా తీసే విషయంలో కొంత ఉదాసీనంగా ఉన్నానేమో అని కూడా ప్రశాంత్ వ్యాఖ్యానించాడు. ఐతే సలార్-2 విషయంలో మాత్రం అభిమానులు ఎంతమాత్రం నిరాశ చెందొద్దని అతను భరోసా ఇచ్చాడు. ఆ సినిమా స్క్రిప్టు విషయంలో ఎంతో కసరత్తు చేస్తున్నట్లు తెలిపాడు. ఆ సినిమాకు రైటింగ్ వేరే లెవెల్లో ఉంటుందని.. తన కెరీర్లోనే బెస్ట్ వర్క్‌గా దాన్ని చెప్పొచ్చని ప్రశాంత్ స్టేట్మెంట్ ఇచ్చాడు. సలార్-2 స్టోరీ, దాని కాన్వాస్ అన్నీ కూడా వేరే స్థాయిలో ఉంటాయని ప్రశాంత్ తెలిపాడు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో చేయబోయే సినిమాకు ప్రి ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. ఇది పూర్తయ్యాక 2026లో సలార్-2ను పట్టాలెక్కించే అవకాశముంది. ఫస్ట్ పార్ట్‌ను సీజ్ ఫైర్ పేరుతో తెరకెక్కించిన ప్రశాంత్.. సెకండ్ పార్ట్‌ను శౌర్యాంగ పర్వం పేరుతో రూపొందించనున్నాడు.

Printed & Published Owned by, B.Srinivas,H No:6-3-439,Kishan Nagar,Karimnagar, Telangana,505001.Printed at Sri Balaji Printing Press.
H No. 4-4-55, Tilak Road, Karimnagar.(TS). RNI No: APTEL/2006/83214